# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - సోమవారం 29 జూన్ 2026 ‖ సంపుటి: 10 ‖ సంచిక: 175 ‖ పేజీలు: 8+4 ‖ వెల రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |


## ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక గూండాల రాజ్యం నడుపుతున్నారా?

- పోలీసులు ఉన్నది భద్రత కల్పించడానికా?
- దాడులకు కాపలా కాయడానికా?
- రైతులకు తోడుగా నిలవడం తప్పా
- మాజీ సీఎం జగన్ అగ్రహం



**అమరావతి, జూన్ 28 (మనం న్యూస్):** మీరు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక గూండాల రాజ్యం నడుపుతున్నారా? అని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడుని నిలదీశారు. రాజధాని రైతుల ఆహ్వానం మేరకు సీఆర్డీయే పరిరక్షణ కమిటీతో కలిసి వెళ్తున్న వైయస్సార్సీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై దాడులు చేయిస్తారా? పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తారా? రైతుల కష్టాలు, అమరావతి పేరుతో మీరు చేస్తున్న అవినీతి, దోపిడీ, రైతులపై దౌర్జన్యాలు బయటకు రానీయకుండా ఉండేందుకే ఇలాంటి దారుణాలు చేస్తారా? ఇది స్వయంగా మీరు ఉసిగొల్పిన దాడికాదా ? అని ట్విట్టర్ లో ప్రశ్నించారు. పోలీసులు ఉన్నది భద్రత కల్పించడానికా? లేక ...మిగతా 2లో

# ఉమ్మడి కుటుంబం మళ్లీ రావాలి





## సంతానం సంపద కావాలి!

**ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని...అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని...సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని సీఎం అన్నారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు.**

- సీఎం చంద్రబాబు

**(అమరావతి, పి మీరా హుస్సేన్ , మనం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి):** కుటుంబ వ్యవస్థ గురించి ఏపీ సీఎం చంద్రబాబు చక్కగా విశ్లేషించారు. జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు పోలియో చుక్కలువేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని కొంతసేపు ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుకు చేసిన ఏర్పాట్లను కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 5 సంవత్సరాల లోపు ఉన్న సుమారు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.

**ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలి: సీఎం**

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లల తల్లిదండ్రులుతో సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళుతున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం అన్నారు. పిల్లల్ని కని, పెంచడం, వారి అలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని అన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో భాగస్వాములు అయ్యేవారని అన్నారు. పిల్లలను విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని, అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని...సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని సీఎం అన్నారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామని సీఎం అన్నారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబుతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్ర పరిశ్రమ మరింత బలపడడానికి కృషి చేస్తా

### మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు, జూన్ 28,మనం ప్రతినిధి :** కలళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో రాబోయే రోజుల్లో తెలుగు చిత్ర పరిశ్రమ మరింత బలపడడానికి తన వంతు కృషి చేస్తానని ఏపీ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో అల్లూరి సీతారామరాజు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల లో పాడుతా హాయిగా పేరుతో సినీ పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్లో శిక్షణ 15 మందికి ధ్రువీకరణ పత్రాలు మంత్రి నిమ్మల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల మాట్లాడారు. పాలకొల్లు చరిత్రను ప్రపంచం నలు దిక్కుల వ్యాపింపజేసిన ఘనత పాలకొల్లు కళాకారులు దే నని మంత్రి నిమ్మల అన్నారు. తీర ప్రాంతం, పర్యాటక, ...మిగతా 2లో

## అమరావతి చంద్రబాబుకు ట్రిపుల్ ఏటీఎం

- రూ.47 వేల కోట్ల అప్పులతో భారీ దోపిడీ
- కూటమి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తే మా పై తప్పుడు కేసులా?
- బాధితులనే ముద్దాయిలను చేస్తారా?
- మాజీ మంత్రి అంబటి రాంబాబు



**గుంటూరు,జూన్,28,(మనం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని, అమరావతి రాజధాని పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ దోపిడీకి తెరలేపారని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ.. గతంలో పోలవరం ప్రాజెక్టును ఏటీఎంగా వాడుకున్న చంద్రబాబు, ఇప్పుడు అమరావతిని 'ట్రిపుల్ ఏటీఎం'గా మార్చి భారీ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పెనుమాకలో నిర్బంధ భూసేకరణను వ్యతిరేకిస్తున్న బాధితులను పరామర్శించడానికి వెళ్లిన వైయస్సార్సీపీ కమిటీపై పోలీసుల సమక్షంలోనే, టీడీపీ శ్రేణులు రాళ్లు, కోడిగుడ్లతో అమానుషంగా దాడి చేశారని మండిపడ్డారు. ఈ దాడిలో కానిస్టేబుల్ తల పగిలితే.. ఆ దాడికి పాల్పడిన నిందితుడిని వదిలేసి, బాధితులైన తమపైనే తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. మరోవైపు విజయవాడలో జరిగిన సాయికృష్ణ లాకప్ డెత్ వ్యవహారాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కదారి పట్టిస్తోందని, నిందితుడైన సీఐ నాగరాజును మాత్రమే రిమాండ్కు పంపి ఉన్నతాధికారులను, టాస్క్ ఫోర్స్ పోలీసులను ...మిగతా 2లో

## సీఐవా.. టీడీపీ నేతవా?

- వైయస్ఆర్సీపీ బందంపై టీడీపీ నేతల దాడి
- కారుపై రాళ్లు విసిరి హత్యాయత్నానికి పాల్పడ్డారు
- వీడియో ఆధారాలతో తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు
- పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారు
- దాడి ఘటనపై ప్రివిలేజ్ కమిటీ, మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్లను ఆశ్రయిస్తాం
- ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

2

## జూలై ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రు. 2711.79 కోట్లు విడుదల

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**(అమరావతి, జూన్ 28,మనం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్ర వ్యాప్తంగా జూలై నెలలో 62,19,648 మంది పింఛన్దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,711.79 కోట్లను విడుదల చేసినట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 1వ తేదీ ఉదయం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పెన్షన్లు పంపిణీ చేస్తామని... కొత్తగా మంజూరైన 7,792 ...మిగతా 2లో

## తోతాపురి మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

- మామిడి రైతుల కోసం ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం అమలు చేయాలి
- తోతాపురి రైతులను ఆదుకునేలా 7.03 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు రూ.281 కోట్ల ఆర్థిక సహకారం ఇవ్వాలి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు సీఎం చంద్రబాబు లేఖ

2

## పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

- ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు అందించాలి
- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎస్. సవిత,ఎమ్మెల్యే బోండా



**(విజయవాడ,జూన్ , 28,మనం బ్యూరో) :** రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తో కలిసి మధురా నగర్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసి మంత్రి సవిత ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... పోలియో నిర్మూలనకు ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా, భావితరాల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ...మిగతా 2లో

## ప్రధాని నరేంద్ర మోడీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం



**సానిబెల్ ఐస్‌లాండ్, జూన్ 28:** ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హోరిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ''ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుంది'' అని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోడీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్'ను బహూకరించింది. 2018లో సుస్థిర ఆర్థికాభివృద్ధి, ప్రపంచ సహకారం, సమ్మిళిత అభివృద్ధి రంగాల్లో ఆయన సేవలకుగానూ సియోల్ శాంతి బహుమతి వరించింది. అదే ఏడాది ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలు జనసేన నాయకులతో కలిసి తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శనం
- రాష్ట్ర భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి సఫలీకృతం కావాలి
- శ్రీవారిని కోరుకున్న మంత్రి దుర్గేష్

2

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

- రచయితల పుస్తకాలు ఎక్కువ కొనుగోలు చేసేలా చర్యలు
- వచ్చే నెలలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శ్రీకారం
- గ్రంథాలయాలకు పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



**విజయవాడ, జూన్ 28,(మనం ప్రతినిధి) :** అమరావతి అతిపెద్ద సెంట్రల్ లైబ్రరీ నిర్మాణ పనులకు జూలైలో శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. కవులు, రచయితల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయాల సందర్శన యాత్ర జరిగింది. ...మిగతా 2లో

## 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వరుస కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు

- హీరో మోటో కార్ప్, జీ రాంజీ, రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొననున్న సీఎం
- నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాలలో సీఎం పర్యటనలు
- జిల్లా పర్యటనల సమయంలో అక్కడే బస చేయనున్న సీఎం

**(అమరావతి,మనం ప్రత్యేక ప్రతినిధి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 1వ తేదీ నుంచి వరుసగా పలు కార్యక్రమాల్లో ...మిగతా 2లో

## బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

- ఫుట్‌సల్ అర్థం తెలుసా
- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**ఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గడం సంతోషంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి బంగారం కొనుగోళ్లు తగ్గించడంపై ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. మనకీ బాత్ 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం ...మిగతా 2లో

# జంతర్మంతర్ వద్ద సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

**ఢిల్లీ, జూన్ 28:** కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనకు పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సంఘీభావం ప్రకటించారు. జంతమంతర్‌లో నిరాహారదీక్ష ప్రారంభించారు. నీట్ పరీక్షలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని సీజేపీ జూన్ 20 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే.

ఆదివారం వాంగ్‌చుక్ సహా వందలాది ఉద్యమకారులు, విద్యార్థులు, రైతు సంఘాల నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించిన తర్వాతా నిరాహార దీక్షను ప్రారంభించారు. దీక్ష ప్రారంభానికి ముందు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో కలిసి వాంగ్‌చుక్ రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్‌కు చెందిన కొందరు రైతు సంఘం నాయకులను జంతర్ మంతర్ వద్దకు రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారని అభిజీత్ దీప్కే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఈ ఒక్క పరీక్ష కోసం చేసే ఉద్యమం మాత్రమే కాదని.. విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చే ఉద్దేశంతో చేపట్టిన ఉద్యమంగా పేర్కొన్నారు.

# రాములోరి సొమ్ముతో జల్సాలు..

## అయోధ్య చోరీ కేసులో విస్తుపోయే విషయాలు

**అయోధ్య, జూన్ 28:** అయోధ్య విరాళాల చోరీ కేసులో విస్మయపరిచే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ కేసులో 8 మందిని అరెస్టు చేయగా వారిలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వారి సొంతూరికి వెళ్లి దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. దాతల విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించేందుకు తొలుత అక్కడ పనికి కుదిరిన అనుకల్ప్ మిశ్రా అధికారులను బతిమాలి తన బావ లవ్‌కుశ్ మిశ్రాను పనిలోకి రప్పించాడు. తన బృందంలో సభ్యుడిగా చేసుకున్నాడు. ఈ చోరీల ప్రధానసూత్రధారి అనుకల్ప్ మిశ్రాగానే సిట్ అధికారులు చెబుతున్నారు.

విచారణలో భాగంగా సిట్ అధికారులు అయోధ్యలోని అనుకల్ప్ సొంతూరికి వెళ్లి గ్రామస్థులను ప్రశ్నించగా.. మొన్నమొన్నటి వరకు సాదాసీదాగా ఉన్న మిశ్రా కుటుంబ పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందని చెప్పారు. ఇల్లు, స్కార్పియో వాహనం కొనుగోలు చేసినట్లు తెలిసింది. అతడి జీవన విధానం కూడా మారిపోయిందని అక్కడున్నవారు తెలిపారు. సొంతూరికి దగ్గర్లో విలాసవంతమైన ఓ ప్రాపర్టీని కూడా కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఊరి చివరన ఓ ఫాంహౌస్ కూడా నిర్మించినట్లు పేర్కొన్నారు.

ఇటీవల గ్రామంలో ఏడు రోజుల పాటు పండగ నిర్వహించినట్టు అనుకల్ప్ మిశ్రా తాత రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. మతగురువులను రప్పించి ఉపన్యాసాలు కూడా ఇప్పించినట్లు చెప్పారు. అయితే, ఈ కేసు గురించి తనకు తెలియదన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు కూడా హాజరైనట్లు చెప్పారు.. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా వచ్చారన్నారు. ఇంత భారీ స్థాయి కార్యక్రమం నిర్వహించేందుకు డబ్బు ఎలా వచ్చిందన్న దానిపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్యాంక్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసిన అనుకల్ప్ మిశ్రా.. మూడేళ్ల క్రితం విరాళాలను లెక్కించే బృందంలో ఉద్యోగిగా చేరాడు. ఆ తర్వాత తన బావ లవ్‌కుశ్ మిశ్రాను అక్కడికి తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి నిధులను చోరీ చేసినట్లు అనుమానాలున్నాయి. లవ్‌కుశ్ మిశ్రా సొంత గ్రామానికి కూడా అధికారులు వెళ్లగా.. ఇటీవలే రూ.లక్షతో కొత్త బైక్ కొనుగోలు చేసినట్లు తెలిసింది. మొత్తం 8 మంది నిందితుల ఆర్థిక పరిస్థితులు, వారి ఆస్తుల గురించి సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే నివేదిక ఇవ్వనున్నారు.

# అమరావతి చంద్రబాబుకు ట్రిపుల్ ఏటీఎం

(మొదటి పేజీ తరువాయి)

కాపాడాలని చూస్తోందని విమర్శించారు. అత్యాధునిక సాంకేతికత గురించి మాట్లాడే చంద్రబాబు.. పోలీస్ స్టేషన్తో పాటు విజయవాడ నగరం మొత్తంలో సీసీటీవీ ఫుటేజ్ ఎలా మాయమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కేసు విచారణ లోపభూయిష్టంగా సాగుతున్నందున, దీనిపై సీబీఐ లేదా స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని కోరుతూ సిట్ చీఫ్ రవిప్రకాష్కు తాము విజ్ఞప్తి పత్రాన్ని పంపినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని దాడులు చేసినా, తప్పుడు కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని, ప్రతిపక్షంగా అమరావతి బాధిత రైతుల పక్షాన వైయస్సార్సీపీ నిలబడి చట్టబద్ధంగా పోరాడుతుందని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ సందర్బంగా ఇంకా ఏమన్నారంటే...

**- వైయస్సార్సీపీ కమిటీపై టీడీపీ రౌడీ మూకల దాడి..**

పెనుమాక గ్రామంలోని ఇష్టం లేని రైతాంగంపై కూటమి ప్రభుత్వం కంపల్సరీ ఎక్విజేషన్ (నిర్బంధ భూసేకరణ) విధానంతో తీవ్ర ఒత్తిడి తెస్తోంది. తమ భూములు ఇవ్వడానికి నిరాకరిస్తూ, చట్టబద్ధంగా పోరాటం చేస్తున్న రైతులంతా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి సహాయం కోరారు. వారి విజ్ఞప్తి మేరకు వైయస్సార్సీపీ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రైతుల ఆహ్వానం మేరకే వైయస్సార్సీపీ కమిటీ పెనుమాక వెళ్తుంటే.. చంద్రబాబు, లోకేష్ల ఆదేశాలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు పోలీసులు చూస్తుండగానే రాళ్లు, కోడిగుడ్లతో దౌర్జన్యానికి దిగారు. అమరావతి ఏమైనా పాకిస్థానా? అక్కడికి వెళ్లడానికి వీసా కావాలా?.

**- అమరావతి పేరుతో భారీ దోపిడీ - ట్రిపుల్ ఏటీఎం**

అమరావతి ఇవాళ ఒక అంతులేని కథలా మిగిలిపోయింది. గతంలో 2014-19 మధ్య ఐదేళ్లు, ఇప్పుడు రెండోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు ముగుస్తున్నా చంద్రబాబు అమరావతిని పూర్తి చేయలేదు. అమరావతి సెల్ఫ్ సస్టైన్ ప్రాజెక్టు అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు రూ.47 వేల కోట్లు అప్పు తెచ్చి ఖర్చు పెడుతున్నారు. చెన్నై, ముంబైలలో చదరపు అడుగు నిర్మాణానికి రూ.5-6 వేలు ఉంటే, ఇక్కడ రూ.12 వేల నుండి రూ.20 వేలు ఇస్తూ భారీగా కమిషన్లు నొక్కుతున్నారు.

మొన్నటి వరకు పోలవరం ఏటీఎం అయితే.. ఇవాళ మట్టి, వంతెన కాంట్రాక్టులలో 20 శాతం కమిషన్లు తీసుకుంటూ అమరావతిని 'ట్రిపుల్ ఏటీఎం'గా మార్చేశారు.

# తోతాపురి మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, జూన్ 28,(మనం ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం- పిడిపియస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ పరిణామాలతో మ్యాంగో పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడం, పరిశ్రమలు కొనుగోళ్లు నిలిపివేయడంతో మార్కెట్లో తోతాపురి ధరలు పడిపోయాయని లేఖలో పేర్కొన్నారు. మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.281 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి ఆ లేఖలో కోరారు. దేశంలోనే మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 3.99 లక్షల హెక్టార్లలో సాగవుతూ 52.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో దాదాపు 91,011 హెక్టార్లలో తోతాపురి రకం సాగవుతోందని తెలిపారు. దీని ద్వారా 8.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తూ లక్షలాది రైతు కుటుంబాలకు జీవనాధారంగా ఉందని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత సీజన్లో పెట్టుబడి వ్యయం పెరగడం, మార్కెట్ ధరలు కుప్పకూలడంతో మామిడి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని లేఖలో పరిస్థితిని వివరించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 7.03 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోళ్లకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అమలు చేస్తున్నట్టు సీఎం లేఖలో వెల్లడించారు. దీంట్లో భాగంగా కిలోకు అదనంగా రూ.4 చొప్పున మామిడి రైతులకు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ మేరకు పిడిపియస్ కింద కేంద్రం మద్దతివ్వాలని... ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు జరిగే ఈ కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను అమలు చేసేలా చూడాలని కేంద్రమంత్రికి రాసిన లేఖలో ముఖ్యమంత్రి కోరారు.



**చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ నేత దయాసాగర్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్కు హాజరైన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ బెంగళూరులో జరిగిన వివాహ రిసెప్షన్లో నూతన వధూవరులు గౌతమి, సుజిత్ లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వైయస్ జగన్. (బెంగుళూరు, మనం న్యూస్)**

# చిత్ర పరిశ్రమ మరింత బలపడడానికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

టెంపుల్ టూరిజం,ఫిల్మ్ ఇండస్ట్రీ బలపడడానికి కూటమి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్మ్‌నిస్ట్యూట్లో శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రలు మంత్రి నిమ్మల అందజేశారు. మాజీ ఎంపీ చెగొండి హరి రామ జోగయ్య మాట్లాడుతూ పాలకొల్లు కి ఫిలిం ఇండస్ట్రీ రావాల్సిన అవశ్యకత ఉందని, దీనికోసం మంత్రి రామానాయుడు, గాంధీ భగవాన్ రాజు కృషి చేయాలని కోరారు. ఫిలిం ఇన్స్టిట్యూట్ గౌరవాధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ విజయవంతంగా నిర్వహించడానికి మంత్రి నిమ్మల రామానాయుడు, మినిస్టర్ డైరెక్టర్ రాజా వనం రెడ్డి కృషితో విజయవంతంగా సాగుతోందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,ఫిల్మ్ ఇనిస్ట్యూట్ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, రాజా వైన్యం రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సినీనటి దివ్యవాణి, కేసిరాజు రాంప్రసాద్, కేవిస్విఎన్ వర్మ, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, దర్శకుడు కూరశాల కళ్యాణ కృష్ణ,కే సుధీర్,గుడాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జూలై ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు

# రు. 2711.79 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మంది వితంతు లబ్ధిదారులకు (ఖిఔఇఛ్ఛ బ్గుఇజౌఏఇ) జూలై 1న పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రూ. 3.12 కోట్లను విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పెన్షన్ల కోసం ఈ నెల విడుదల చేసిన నిధులతో కలుపుకుని రూ. 68,598.44 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని... నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిధులను ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి కొండపల్లి తెలిపారు.

# సీఐవా.. టీడీపీ నేతవా?

**తాడేపల్లి,జూన్, 28,(మనం ప్రతినిధి):** తనపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడినప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు బాధితులనే ప్రశ్నిస్తున్నారని వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 27న ఉండవల్లి వద్ద తనపై జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వీడియో ఆధారాలు, ఫొటోలు, ఇతర సాక్ష్యాలతో తాడేపల్లి సీఐకి ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక ప్రజాప్రతినిధిపై దాడి జరిగితే కేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, సీఐ రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తూ బాధితులపైనే నిందలు వేయడం విచారకరమన్నారు. దాడికి పాల్పడిన టీడీపీ నేతలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రాజధాని రైతుల ఆహ్వానం మేరకే వెళ్లాం**

రాజధాని ప్రాంత రైతుల ఆహ్వానం మేరకు వారి సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తే ఉండవల్లిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మా బృందంపై దాడి చేశారు. నా కారును ధ్వంసం చేయడమే కాకుండా బండరాళ్లు విసిరి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన పూర్తి వీడియో ఆధారాలతో సీఐకి ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోవాల్సింది పోయి మాపైనే నిందలు వేయడం బాధాకరం. ఒక ప్రజాప్రతినిధిపై దాడి జరిగితే న్యాయం చేయాల్సిన పోలీసులు రాజకీయ నాయకుల్లా వ్యవహరించడం చాలా సిగ్గుచేటు.

**దాడి చేసింది టీడీపీ నాయకులే**

మాపై దాడి చేసింది రైతులు కాదు, టీడీపీ నాయకులే. నా కారుపై రాయి విసిరింది టీడీపీ యువజన అధ్యక్షుడు రాయపాటి కిరణ్, భౌతిక దాడికి పాల్పడింది టీడీపీ మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ. అమరావతికి మేమెప్పుడూ వ్యతిరేకం కాదు. అక్కడ జరుగుతున్న అవినీతికే వ్యతిరేకం. దాడిపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినా సీఐ రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్నారు. మా ఫిర్యాదును స్వీకరించకపోతే ప్రైవేట్ కేసు వేయడానికైనా వెనుకాడం.

**ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తాం**

ఈ దాడి ఘటనను ఇక్కడితో వదిలిపెట్టే ప్రసక్తే లేదు. రేపే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తాం. అవసరమైతే ఈ సీఐని కూడా ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరుపరుస్తాం. మానవ హక్కుల కమిషన్తో పాటు ఎస్సీ కమిషన్ను కూడా ఆశ్రయిస్తాం. నేను ప్రజాప్రతినిధిని, రాజధాని ప్రాంతానికి చెందిన వ్యక్తిని. రాజధానికి వెళ్లే హక్కు నాకు లేదా? మీరు రావద్దని చెప్పినా వచ్చారని సీఐ మాట్లాడటం విడ్డూరంగా ఉంది' అని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్కుమార్ అన్నారు.

# బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పలు అంశాలను ప్రస్తావించారు. నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్ గురించి వివరించారు. ''పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల దేశ ప్రజలకు కొన్ని విజ్ఞప్తి చేశాను. సాధ్యమైన మేర కొంతకాలం పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని చెప్పాను. నా పిలుపునకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. సందేశాల ద్వారా వారి అనుభవాలను పంచుకున్నారు. ఇంతకాలం సొంతవాహనాల్లో వెళ్లినవారు.. ఇప్పుడు ఇతరులతో కలిసి వెళ్తున్నారు. ఈసారి విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకున్నామని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తున్నారు'' అని మోడీ సంతోషం వ్యక్తంచేశారు.





అలాగే యువత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో నాగాలాండ్ రాష్ట్రం స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ''ఆ రాష్ట్రంలో 'నాగాలాండ్ బేబీ లీగ్' నడుస్తోంది. 5 నుంచి 12 ఏళ్ల మధ్య వయసులో ఉన్న చిన్నారుల్లో స్ఫూర్తి నింపి.. వారు క్రీడలవైపు మొగ్గుచూపేలా చేస్తోన్న అసాధారణ లీగ్ అది. అదే రాష్ట్రంలో నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఫుట్‌సల్ పదం చాలామందికి కొత్తగా ఉంటుంది. ఇండోర్ ఫుట్‌బాల్‌ను అలా పిలుస్తారు. ప్రతి జట్టులో కేవలం ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. సాధారణ ఫుట్‌బాల్ మైదానంతో పోలిస్తే.. వారు ఆడే స్థలం చాలా చిన్నగా ఉంటుంది. దీంతో ఆటగాళ్లు చాలావేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆడబిడ్డల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇది అద్భుతమైన వేదికగా నిలుస్తోంది'' అని నరేంద్ర మోడీ కొనియాడారు.

**హర్గిలా ఆర్మీని కొనియాడిన ప్రధాని..**

అంతరించిపోతున్న హర్గిలా పక్షిని రక్షించడంలో అస్సాం 'హర్గిలా ఆర్మీ' చేస్తోన్న కృషిని ప్రధాని మోదీ కొనియాడారు. ఒకప్పుడు ఈ పక్షిని అశుభంగా భావించేవారు. కానీ, ఇప్పుడు అది ఆ రాష్ట్రంలోని గ్రామాలకు ఒక గుర్తింపుగా మారిపోయింది. '' ప్రకృతిని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన ఈ పక్షిని ఒకప్పుడు చూడటానికి కూడా ఇష్టపడలేదు. దాని గూడులున్న చెట్లను కూడా కొట్టివేసేవారు'' అని ప్రధాని వెల్లడించారు. ఆ మూఢనమ్మకాన్ని జీవశాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ మార్చివేశారన్నారు. దాంతో ఇప్పుడు ఆ పక్షిని కాపాడేందుకు హర్గిలా ఆర్మీనే సిద్ధమైందని చెప్పారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

**తిరుమల,అమరావతి,జూన్, 28,(మనం ప్రత్యేక ప్రతినిధి) :** సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అగ్రగామిగా దూసుకుపోవాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఆదివారం నిడదవోలు నియోజకవర్గ జనసేన నేతలతో కలిసి స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



అత్యంత నిష్ఠతో 'చాతుర్మాస దీక్ష'ను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్ష ఎటువంటి విఘ్నాలు లేకుండా, నిరాకంటంగా, దిగ్విజయంగా పూర్తికావాలని ఆ శ్రీనివాసుడిని వేడుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పడుతున్న తపన, చేస్తున్న కృషి సంపూర్ణంగా సఫలీకృతం కావాలని, అందుకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుఖసంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. మన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పుంజుకుని, ప్రజలందరి ఆకాంక్షలకు ప్రతిరూపమైన అద్భుత రాజధానిగా త్వరలోనే సాకారం కావాలని స్వామివారి పాదాల చెంత ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు. 'రాష్ట్ర సంక్షేమం, ప్రజా రాజధాని నిర్మాణంపై శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆశిస్తున్నానన్నారు.

# పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.సుమారు రూ.6.5 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ పోలియో బూత్ల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ అందించి, ఆంధ్రప్రదేశ్ను సంపూర్ణ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పోలియో రహిత భారతదేశ నిర్మాణమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలియో నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించి, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువచ్చామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్లో పోలియో పూర్తిగా నిర్మూలన కావడం ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితమని, ఈ మహమ్మారి మళ్లీ ప్రబలకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే పల్స్ పోలియో కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వానికి అధికారం ఒక అలంకారం కాదని, ప్రజాసేవ అనే బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రి సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డీఎమ్ అండ్ హెచ్ వో జె. ఇందుమతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రీతి అభిషా, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి బి. శరత్ బాబు, జిల్లా హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. నవీన్ కుమార్, రోటరీ క్లబ్ కు చెందిన వై. పార్థ సారథి, కె. మధు, మధురా నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

తొలుత ఈ బస్సు యాత్రను సివిల్ కోర్టుల వద్ద ఉన్న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయం వద్ద ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాల ప్రాశస్త్యాన్ని నేటి తరం వారికి తెలియజేసే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఇటువంటి యాత్ర చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు రచయితలకు అందజేసేందుకు తానెప్పుడు సిద్ధంగా ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా వీబీఎఫ్ఎస్ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రచయితల పుస్తకాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అమరావతిలో సకల సౌకర్యాలతో విశాలమైన సెంట్రల్ లైబ్రరీ నిర్మాణ పనులకు జూలైలో శంకుస్థాపన చేస్తామని రెండేళ్లల్లో పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. గ్రంథాలయాల ప్రస్తుత స్థితి మార్పు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్, సాహితీ వేత్తలు గుమ్మా సాంబశివరావు, వేముల హజరత్తయ్య గుప్తా, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు. యాత్ర ఉద్దేశాలను ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాశ్ సభకు వివరించారు. ఈ సందర్భంగా చెన్నాప్రగడ శర్మ రచించిన కవిత్వం కురిసింది కవితా సంకలనం, ఎం.ఎన్.వి. ప్రసాద్ రచించిన ఆవకాయ్ శతకం, ఎస్.ఆర్. పృథ్వీ రచన ఆరుద్ర సప్తతి ఉత్సవం పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం బస్సుల్లో కవులు, రచయితలు బయలు దేరి నగరంలోని ఠాగూర్ గ్రంథాలయం, రామ్మోహన్ లైబ్రరీ, హనుమంతరాయ గ్రంథాలయం, సర్వోత్తమ గ్రంథాలయాలను సందర్శించి వాటి విశిష్టతలను అక్కడ పుస్తకాలను పరిశీలించారు. ముగింపు వేడుకల్లో పలువురు పాల్గొని వారి సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం తరపున ప్రభుత్వ ఉగాది పురస్కార విజేత గబ్బిట దుర్గాప్రసాద్ను సత్కరించారు. అతిథులు, కవులు, రచయితలకు సంస్థ పక్షాన ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమాలను సంఘ ప్రతినిధులు నానా, సోమేపల్లి వశిష్ట, శర్మ సీహెచ్. రాజశేఖర్ పాణిగ్రాహి, కోపూరి పుష్పాదేవి, చింతా లక్ష్మీ సుజాత, వేలూరి సుధారాణి తదితరులు పర్యవేక్షించారు.

# 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వరుస కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొననున్నారు. 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఆయన పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. జిల్లా పర్యటనల్లో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యమాల్లో సిఎం పాల్గొననున్నారు. 1వ తేదీ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో పర్యటించనున్నారు. అదే రోజు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీ సిటీలో ద్విచక్ర వాహనాల సంస్థ హీరో మోటో కార్ప్ గ్లోబల్ పారట్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. దాదాపు రూ.750 కోట్ల పెట్టుబడులతో హీరో సంస్థ ఈ పారట్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. దీనికి శంకుస్థాపన చేయనున్నారు.

రాత్రికి అక్కడే బస చేస్తారు. 2వ తేదీ ఉదయం తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ (విబి జి రామ్ జి) ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తిరుపతి పట్టణంలో ప్రైవేటు హోటల్ లో జరిగే జియస్టిపి కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ వర్క్ షాప్ నకు నీతి ఆయోగ్ సభ్యులతో పాటు, పీఎం ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారు. రెండవ తేదీ రాత్రి తిరుపతిలోనే సిఎం బస చేస్తారు.

3వ తేదీ ఉదయం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మూడు రోజుల పర్యటనలో భాగంగా అక్కడి నుంచి సిఎం చంద్రబాబు కుప్పం బయలుదేరి వెళతారు. 3 తేదీ నుంచి 5 వతేదీ వరకు సిఎం కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. 5వ తేదీన అమరావతికి తిరిగి చేరుకుంటారు.

# ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక గూండాల రాజ్యం నడుపుతున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

అరాచకాలకు, దాడులకు కాపలా కాయడానికా? ఒకరిద్దరు పోలీసు అధికారులు దగ్గరుండి ఈ దాడిని కో-ఆర్డినేట్ చేయడం అత్యంత దారుణం అన్నారు. అమరావతి పేరుతో మీరు చేస్తున్న దారుణాలకు బలైపోతున్న రైతులకు తోడుగా నిలవడం తప్పు అవుతుందా? భూములు ఇవ్వని వారిని భూసేకరణ నోటీసుల పేరుతో వేధించడం, వారి పొలాలకు వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం, ఈ రైతుల పొలాల్లో అక్రమంగా మట్టి తవ్వి దోపిడీచేస్తున్నారు. ఇంకా దారుణం ఏంటంటే కొండవీటి వాగును నీటిని వారి భూముల్లోకి బలవంతంగా మళ్లించి, గత్యంతరంలేని పరిస్థితులను వారికి కల్పించడం, భూములు ఇవ్వకపోయినా, రిటర్నబుల్ ప్లాట్లకింద రైతుల పొలాలను, వారి అనుమతి లేకుండానే రిజిస్ట్రేషన్లు చేయించడం ఇన్నిరకాలుగా నరకయాతనకు గురిచేస్తుంటే, ఆ బాధలు భరించలేక రైతులు కన్నీరు పెడుతుంటే, వారి గోడు వింటూ వారికి భరోసా ఇచ్చే కార్యక్రమం మేం చేస్తుంటే, మీరు మీ వాళ్లచేత రౌడీయిజం చేయిస్తారా? అని జగన్ ప్రశ్నించారు.

అమరావతి పేరుతో ఇప్పటికే వేలాది ఎకరాలు తీసుకున్నారు. ఇంకా ఎందుకు కావాలి? ఎవరి కోసం కావాలి? మీ బినామీలు, మీ నాయకులకు భూములు పంచడానికి తమను నాశనం చేస్తారా? అని రైతులు అడుగుతున్న ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం ఇవ్వగలరా? చంద్రబాబుగారు, ఇవాళ మీ అవినీతి, దోపిడీకోసం రాష్ట్రంలో జంగిల్ రాజ్యాన్ని స్థాపించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగంతో మీ పచ్చముఠాలతో స్వైరవిహారం చేయిస్తున్నారు. ప్రజా గొంతుకలను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు. దీనిపై ఇదివరకే మేం చాలాసార్లు హెచ్చరించాం. అయినా మీలో మార్పు రాలేదు సరికదా, రోజురోజుకూ మీ దుర్మార్గాలను రెట్టింపు చేస్తున్నారు.

ఇవాళ మీరు మొదలుపెట్టిన ఈ దుష్ట సంప్రదాయానికి, రేపు రెట్టింపు స్పందన ఉంటుంది. ప్రజలు మిమ్మల్ని క్షమించరు. మీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడం ఖాయం. మీరు చేసే దాడులకు వైయస్సార్సీపీ తలవంచదు. అమరావతి పేరుతో రైతులను మీరు పెడుతున్న ఇబ్బందులను, అవినీతి, దోపిడీలను, దౌర్జన్యాన్ని ఎప్పటికప్పుడు మేం ఎండగడతాం. రైతులు, బాధితులు ఎప్పుడూ ఒంటరివాళ్లు కాదు. వారి పక్షాన నిలబడుతూ, వైయస్సార్సీపీ వారికి తోడుగా నిలుస్తుందనీ జగన్ భరోసా ఇచ్చారు.

## పాత్రికేయులు వృత్తి నైపుణ్యతలను పెంచుకుని సేవలందించాలి



- **మంత్రి నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,జూన్ 28,మనం ప్రతినిధి:** పాత్రికేయులు ఎప్పటికప్పుడు నిరంతరం వృత్తి నైపుణ్యతను పెంచుకుని సేవలందించాలని ఏపీ రాష్ట్ర జలవణరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సీఆర్ మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ అధ్యక్షతన చైర్మన్ ఆల పాటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజులపాటు శిక్షణ తరగతుల ముగింపు సభలో మంత్రి నిమ్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా రెండు రోజులపాటు పునఃశ్చరణ శిక్షణ పొందిన పాత్రికేయులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అంతకుముందు రెండో రోజున శిక్షణ కార్యక్రమంలో క్రైం వార్తలు ఇవ్వడంపై మంగేష్,రూరల్ వార్తలు సమర్పణపై డి సోమసంద్రం,వాసవి తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పాత్రికేయులు హాజరయ్యారు.

## వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి దివ్యదర్శనం

**సకల లోకాల పాలకుడిగా భక్తులకు అభయమిచ్చిన స్వామి వారు**

**వైభవంగా కళ్యాణోత్సవం**

**సోమవారం రాత్రి గరుడ సేవ**




**తిరుపతి జూన్28 మనం న్యూస్:** అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు సర్వభూపాల వాహనంపై విచ్చేసి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు.రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో గోవింద నామస్మరణల మధ్య స్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని దివ్యానుగ్రహాన్ని పొందారు. అంతకుముందు ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవంసాయంత్రం 4 గంటలకు శ్రీవారిని కళ్యాణ మండపానికి వేంచేపు చేయగా, 4.30 నుండి 6.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆర్జిత కళ్యాణోత్సవం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ దివ్యోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

**సోమవారం ఉదయం మోహినీ అవతారం - రాత్రి గరుడసేవ**

జూన్ 29న సోమవారం ఉదయం 8 గంటలకు పల్లకిపై మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదే రోజు రాత్రి 7.30 గంటలకు బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడ వాహనసేవలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

గరుడసేవకు అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ వాహనసేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

**తిరుమల జూన్ 28 మనం న్యూస్:** సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అగ్రగామిగా దూసుకుపోవాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఆదివారం నిడదవోలు నియోజకవర్గ జనసేన నేతలతో కలిసి స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అత్యంత నిష్ఠతో 'చాతుర్మాస దీక్ష'ను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్ష ఎటువంటి విఘ్నాలు లేకుండా, నిరాకంటంగా, దిగ్విజయంగా పూర్తికావాలని ఆ శ్రీనివాసుడిని వేడుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పడుతున్న తపన, చేస్తున్న కృషి సంపూర్ణంగా సఫలీకృతం కావాలని, అందుకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుఖసంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. మన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పుంజుకుని, ప్రజలందరి ఆకాంక్షలకు ప్రతిరూపమైన అద్భుత రాజధానిగా త్వరలోనే సాకారం కావాలని స్వామివారి పాదాల చెంత ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు. 'రాష్ట్ర సంక్షేమం, ప్రజా రాజధాని నిర్మాణంపై శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆశిస్తున్నానన్నారు.

## పరిశోధనలే సమాజాభివృద్ధికి పునాది

- **డాక్టర్ హెచ్. వినోద్ భట్**

**చిత్తూరు, జూన్ 28 మనం న్యూస్ :** సమాజ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పరిశోధనలు నిర్వహించి, వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రచురించడం ద్వారా పరిశోధకులు విద్యా రంగంలో విశిష్ట గుర్తింపు పొందగలరని ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ అన్నారు. ది అపోలో యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ రీసర్చ్ ఆధ్వర్యంలో 'ది డాక్టరల్ జర్నీ: ఎసెన్షియల్ స్కిల్స్ ఫ్రమ్ రీసెర్చ్ టు పబ్లికేషన్' అంశంపై నిర్వహించిన నాణ్యమైన పరిశోధన, అంతర్జాతీయ ప్రచురణల వర్క్షాప్ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ భట్ మాట్లాడుతూ, పీహెచ్డీ పరిశోధన అనేది కేవలం డిగ్రీ సాధించే ప్రక్రియ మాత్రమే కాదని, సమాజానికి ఉపయోగపడే కొత్త విజ్ఞానాన్ని సృష్టించే బాధ్యత అని అన్నారు. పరిశోధకులు శాస్త్రీయ దృక్పథంతో, నైతిక విలువలను పాటిస్తూ పరిశోధనలు నిర్వహించాలని సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాల జర్నల్స్లో పరిశోధనా వ్యాసాలను ప్రచురించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిజిగ్నేట్ వైస్ చాన్సలర్ డా. నితిన్ ఎం. నాగర్కర్, రిజిస్ట్రార్ అనిల్ కుమార్ ఎస్., స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డా. జగదీశన్,



వర్క్షాప్ కన్వీనర్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.బి. హిమాబిందు, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పీహెచ్డీ గైడ్లు, పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిశోధన నుంచి అంతర్జాతీయ స్థాయి ప్రచురణ వరకు అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై ఈ వర్క్షాప్లో పరిశోధకులకు ఆచరణాత్మక మార్గదర్శనం అందించారు.

## న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి

- **రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్ జయ సూర్య**

**పలమనేరు జూన్ 28 మనం న్యూస్:** చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలని రాష్ట్ర హైకోర్టున్యాయమూర్తి,జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎన్. జయ సూర్య పేర్కొన్నారు. ఆదివారం పలమనేర్ పట్టణంలో కోర్టు సముదాయ భవనమునందు ఒకవవ అదనపు సివిల్ జడ్జి( జూనియర్ డివిజన్) కం- ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ భవన సదుపాయం ప్రారంభించారు.రెండవ వ అదనపు సివిల్ జడ్జి( జూనియర్ డివిజన్) కం- ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ భవన సదుపాయంపలమనేర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కొన్ని మౌలిక వసతుల పనులను ప్రారంభించారు, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు, అనంతరం మొక్కను నాటారు.




కోర్టులోని ప్రత్యేక సమావేశం మందిరంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జస్టిస్ డి.రమేష్, జస్టిస్ కె.మహేశ్వరరావు,జస్టిస్ టిసిడి శేఖర్, జిల్లా జడ్జ్ అరుణ సారిక, పలమనేర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇషాద్ అలీ ఖాన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ తుషార్ డు డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ జస్టిస్ మరియు జిల్లా జడ్జి ఎన్ జయసూర్య మాట్లాడుతూపలమనేరులో మెరుగైన మౌలిక సదుపాయాలతో న్యాయస్థాన భవనం నిర్మించారన్నారు. న్యాయవాదులలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి, ప్రజలకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగించడంలో భాగంగా స్వయంగా కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు.పలమనేరు న్యాయస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మరియు రెండో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులను ప్రారంభించిన సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ పలమనేరు బార్ అసోసియేషన్కు అభినందనలు తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



**కుక్కునూరు, జూన్ 28( మనం న్యూస్ ):** స్థానిక మండల పరిధిలో కివ్వక సచివాలయం కార్యాలయం ఆవరణలో ఆదివారం వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మంత్రి గోపాల కృష్ణ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు.ఒక వేల ఈరోజు ఏదయినా కారణంచే పోలియో చుక్కలు వేయడం కుదరకపోతే సంబంధిత వైద్య సిబ్బంది మీ గృహాలకు వచ్చి స్వయంగా వేస్తారని కావున తల్లిదండ్రులు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి స్నేహ, ఏఎన్ఎం సీతా,ఆశ కార్యకర్తలు బోళ్ల నాగమణి, సుజాత, రాజమ్మ పలువురు పాల్గొన్నారు.

## భారత్‌లో పోలియో లేకపోయినా.. ఇంకా జాగ్రత్తలు తప్పనిసరి

- **రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సురేష్ కుమార్**

**తిరుపతి, జూన్ 28 మనం న్యూస్:** దేశ వ్యాప్తంగా పోలియో వ్యాధిని సమూలంగా నివారించే దిశగా 0-5 సం .ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెసి ఆర్ గోవిందరావు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శారదా దేవి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ సదాశివ, డి ఎం అండ్ హెచ్ వో బాలకృష్ణ నాయక్, ఆర్డిఓ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా తిరుపతి లోని ఎం ఆర్ పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, స్థానిక ఎం ఎల్ ఏ



ఆరణి శ్రీనివాసులు లు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు 2 చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం ద్వారా భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా తయారు చేయగలమని పేర్కొన్నారు. ఇప్పటికే భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా వరల్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ఇంకా పోలియో ప్రభావం ఉండడం, ఇతర దేశాల నుండి మన దేశానికి ప్రజలు రాకపోకలు జరుపుతున్న నేపథ్యంలో పోలియో వైరస్ పట్ల మరి కొన్ని సంవత్సరాలు జాగ్రత్త వహించాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉందని, ఈ నెల 28న రాష్ట్రం లో 29 వేల బూత్ లతో పాటు 1,144 మొబైల్ ట్రాన్సిట్ బూత్ ల ద్వారా పోలియో చుక్కలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను సుమారు 1.31 లక్షల మంది ఏ ఎన్ ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలను వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 0-5 సం.ల వయసు గల పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రతి సంవత్సరం రెండు సార్లు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 28వ తేదీ ఆదివారం పి హెచ్ సి లు, హెల్త్ కేర్ సెంటర్ లు, అంగన్వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ల వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2,59,843 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయవలసి ఉందని తెలిపారు.

## షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు

**తిరుపతి జూన్28 మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించి, వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడంతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాల్సిన అవసరాన్ని పోలీసులు వివరించారు. కౌన్సిలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, సమాజంలో శాంతియుతంగా, సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యులతో కలిసి గౌరవప్రదమైన జీవితం గడపాలని, ఉపాధి మార్గాలను



ఎంచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని హితవు పలికారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఎవరైనా నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దిగినా, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతర నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించడం, నేరాలను సమర్థవంతంగా అరికట్టడం, ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రతను కాపాడడం తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం ఇటువంటి కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## గోల్ కోస్ట్ బీచ్ అభివృద్ధితో ఆర్థికాభివృద్ధికి ఊతం



- **జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

**నరసాపురం, జూన్ 28 (మనం న్యూస్) :** నరసాపురం-పేరుపాలెం గోల్ కోస్ట్ బీచ్ను అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. గోల్ కోస్ట్ బీచ్ తీర ప్రాంతంలో ప్రతిపాదిత పర్యాటక అభివృద్ధి, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై ఆదివారం నరసాపురం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులనుద్దేశించి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పరస్పర లబ్ధి చేకూరే విధంగా రూపొందించడం జరుగుతుందని అన్నారు. నరసాపురం-పేరుపాలెం గోల్ కోస్ట్ బీచ్ అభివృద్ధి చెందితే ఈ ప్రాంతం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశాలు ఉన్నాయని తద్వారా హోటళ్లు, రెస్టారెంట్లు, హోమ్ స్టేలు, రవాణా, చిరు వ్యాపారాలు, వినోద సేవలు వంటి అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి ప్రక్రియలో రైతుల హక్కులు, ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, చట్టపరమైన నిబంధనలను పూర్తిగా పాటిస్తూ రైతుల భాగస్వామ్యం తోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి అపోహలు, అవాస్తవ ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వ అధికారుల ద్వారా సరైన సమాచారం తెలుసుకోవాలని రైతులకు సూచించారు. స్థానిక ప్రజల సహకారం, పారదర్శకత, రైతుల భాగస్వామ్యంతోనే గోల్ కోస్ట్ బీచ్ అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని, ఈ అభివృద్ధి వల్ల ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మొగల్తూరు తహసీల్దార్ రాజ్ కిషోర్, పర్యాటక శాఖ అధికారులు, తీరప్రాంత రైతులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ పార్థసారథి



**పరిగి (మనం న్యూస్) జూన్ 28:** పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణంలోని శ్రీ బీరలింగేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథి. అదే విధంగా అంతకు ముందు ప్రాతః కాలంలోనే మడకశిర నియోజకవర్గం మడకశిర రూరల్ మండలం చందకచర్ల ఆంజనేయ స్వామిని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారిని దర్శించి తన చిరకాల స్వప్నమైన కేంద్రమంత్రి పదవి అబ్బడానికి వరమివ్వాలని మొక్కుబడి తీర్చుకొన్నట్లు నాయకులు, కార్యకర్తలు అభిమానులు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ - మున్సిపల్ - విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తక్షణం ఆపాలి

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 28:** హిందూపురం ట్రావెల్స్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఆదివారం రౌండ్ టేబులసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ఏపీఎస్ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను, బస్టాండ్లను ప్రైవేటు వారికి అప్పజెప్పడం అనే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆర్టీసీ సంస్థకు ఆ బస్సులు అప్ప చెప్పాలని ఏ ఒక్క బస్టాండ్ ను ప్రైవేటు పరం చేయకూడదని ఆర్టీసీ ఆదాయంతో బస్టాండ్లలో చార్జింగ్ పాయింట్స్ను ఏర్పాటు చేయడము నష్టాలు వచ్చినా ప్రైవేటు వారికి ఆర్టీసీ సంస్థ ద్వారానే వారికి లాభం చేకూర్చే విధంగా అన్ని విధాలుగా ప్రైవేట్ సంస్థలు బాగు కోసమే ఈ ప్రైవేటీకరణ అని దుయ్యబట్టారు.దీని తోపాటు పురసేవలను కూడా




మున్సిపల్ రంగంలో 975 673 జీవన ప్రకారం 14 పౌర సేవలను ప్రైవేటు వారికి ఇచ్చే ప్రయత్నం సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీలునాయకులు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీరాములు వైయస్సార్సీపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అమానుల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎరుకల శంకరయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్ ,ఆల్ ఇండియా బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావు జయంతోత్సవం

- **మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్**

**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** మడకశిర పట్టణం ఆదిరెడ్డిపాళ్యంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం భారత మాజీ ప్రధాన మంతత్రి పివి నరసింహరావు జయంతోత్సవా ను ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా పీవీ నరసింహరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు నేల గర్వించదగ్గ ముద్దుబిడ్డ, నవభారత ఆర్థిక వ్యవస్థకు ఆద్యుడు, మాజీ ప్రధానమంత్రి 'భారతరత్న' స్వర్గీయ పి.వి. నరసింహారావు వారి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వారు చేసిన సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా నిలబెట్టాయన్నారు. వారి స్ఫూర్తి జాతికి ఎప్పటికీ మార్గదర్శకమని అయన పీవీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు,లోకేష్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోడిపల్లి మోహన్ కుమార్,మడకశిర పట్టణ అధ్యక్షుడు బాబు ప్రసాద్,నాయకులు సాయి సనత్, అనంత,శివ, తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకూ రెండు పోలియో చుక్కలు ప్రాణాలకు శ్రీరామరక్ష

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 28 మనం న్యూస్:** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో గోళ్ల గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం కళ్యాణదుర్గం గోళ్ల ప్రతి బిడ్డకు వేసే రెండు పోలియో చుక్కలు వారి నిండు ప్రాణాన్ని కాపాడుతాయి అని టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు కళ్యాణదుర్గం మండలం 'గోళ్ల' గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

ఈ సందర్భంగా పోలియో కేంద్రంలో చిన్నారులకు చుక్కలు వేయించిన అనంతరం టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు మాట్లాడుతూ చిన్నతనంలోనే పోలియో చుక్కలు



వేయిస్తే పిల్లలకు జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తలారి ఎస్వామి, దేవర్ల సురేష్, లింగమయ్య, నాగభూషణ, దాదులూరి సురేష్, తలారి రమణ, ఎద్దుల మల్లికార్జున, కురువ నారాయణ తదితరులు చురుగ్గా పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలి



**నరసాపురం, జూన్ 28 (మనం న్యూస్) :** పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం కీలకమని కావున ప్రజలు ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక కొప్పర్తి వేణుగోపాలరావు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద, మొగల్తూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్ల లోపు చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఎమ్మెల్యే నాయకర్ కోరారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సేవలను అభినందిస్తూ, లక్ష్యానికి అనుగుణంగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమానతకు ఊపిరి పోయాలి..!

కాలే కడుపుల తండ్లాటలో
సగటు బ్రతుకు మాడిపోకూడదు
చలువదనాల భరోసా నీడలో
కలకాలం జీవించేలా చేయాలి
అంటీ అంటని అవరోధాల కింద
నమ్మకం నలిగిపోకూడదు
ఇచ్చిన మాటకు ఊతమై నిలవాలి
ఎవరు ఏమన్నా సరే
యుద్ధం మొదలైపోయినా సరే
కోరలు చాచే బల్ల కింద చేతులలో
అమాయకత్వం నలిగిపోకూడదు
ఎర్రపొద్దును అడ్డు పెట్టి
మలిపొద్దుకు న్యాయం జరగాలి
గోడ కింద గుసగుసలకు
నోరు నొక్కి మూత పెట్టాలి
ధర్మానికి కవచంలా ఊతమై కదలాలి
చిన్నచూపు చురుకుదనానికి
కోరలు తెంచి ముందుకెళ్ళాలి
బడుగు గుడిసెల్లో బ్రతుకు దీపం వెలగాలి
గింజులాటల్లో పొద్దు గడిపే తనానికి
కళ్లెం తొడిగి దారిలో పెట్టుకోవాలి
గీత గీసే హద్దులకు చరమగీతం పాడి
సమానతకు పట్టాభిషేకం చేయాలి
ఎవరు ఏమనుకున్నా సరే
కింద చూపు తనాన్ని తొక్కిపెట్టి
న్యాయ దేవత కళ్ళకు గంతలు విప్పాలి
హక్కులపై ఉక్కపాద ధోరణికి
పిడికిలి బిగిస్తూ నినదిస్తూ కదలాలి
అక్రమాల పుట్టల్ని పెకిలిస్తూనే
నిక్కచ్చి స్వభావానికి ఆజ్యం పోయాలి
ఎదుగుదలకు అడ్డుకట్ట వేసే తాంత్రికానికి
ఎదురేగుతూ పోరాటం చేయాలి
వితండవాదపు తాండవానికి
నియంత్రణకై లక్ష్మణ రేఖ గీయాలి
వాగ్దానపు వక్ర ఘాటు విస్తరించకముందే
సమాజాన్ని జాగృతం చేయాలి
ఎవరు ఏమన్నా సరే
మానవతను బ్రతికించడం కోసం
సమానతకు ఊపిరి పోయాలి
తారతమ్యాల గోడలను
అడ్డు తొలిగిస్తూ అడుగుల్ని కదపాలి

**- నరెద్దుల రాజారెడ్డి**
9666016636

# విశ్వహితమే పరమ ధర్మమన్న 'విశ్వంభర'



తెలుగు సాహిత్య చరిత్రలో మైలు రాయిగా నిలిచిన గ్రంథం 'విశ్వంభర'. కవి సామ్రాట్, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి 1992లో రచించిన ఈ మహాకావ్యం 24 అధ్యాయాలు, 2036 పద్యాలతో అలరారుతుంది. 1996లో దేశ అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీఠ్ అవార్డు ఈ కావ్యానికే దక్కింది. విశ్వమానవ సౌభ్రాతృత్వం, ధర్మసంస్థాపన ఈ కావ్యానికి ప్రాణం.

సినారె ఈ కావ్యానికి మహాభారతం చివరి ఘట్టాన్ని,అంటే కురుక్షేత్ర యుద్ధానంతర కాలాన్ని వస్తువుగా ఎంచుకున్నారు. కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, ఉద్ధవుడు ప్రధాన పాత్రలు. యుద్ధం అయిపోయింది. కానీ యుద్ధం తర్వాత ఏమి మిగిలింది? లక్షలాది మంది సైనికుల కళేబరాలు, అనాథలైన పిల్లలు, విధవలైన స్త్రీలు, శిథిలమైన రాజ్యాలు.

ఈ నేపథ్యంలో కృష్ణుడు 'ధర్మసంస్థాపన' ఎలా చేస్తాడు? అధికారం చేతికి వచ్చిన తర్వాత మనిషి ధర్మం తప్పకుండా ఎలా ఉండాలి? స్త్రీ-పురుష సంబంధాలు, రాజు-ప్రజ సంబంధాలు, మనిషి-ప్రకృతి సంబంధాలు ఎలా ఉండాలి? అనే ప్రశ్నలకు సినారె పౌరాణిక పాత్రల నోట ఆధునిక సమాధానాలు చెప్పించారు. ఇది కృష్ణుడి జీవిత చరిత్ర కాదు. యుద్ధానంతర పునర్నిర్మాణ కావ్యం. 1945లో రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం ఎదుర్కొన్న సమస్యలకు, నేడు రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధాల మధ్య మనం అడుగుతున్న ప్రశ్నలకు సినారె 1992లోనే సమాధానం రాశారు.

'విశ్వంభర' సాంప్రదాయ పద్య కావ్యం. శతక, ద్విపద, తేటగీతి, సీస, మత్తేభ, శార్దూల పద్యాలు కావ్యానికి అందం తెచ్చాయి. సినారె సంస్కృత సమాసాలు వాడినా, అవి కఠినంగా అనిపించవు. కారణం ఆయన భాషలోని లయ, మాధుర్యం.
'విశ్వంభర వినుమా, విశ్వహితమే పరమ ధర్మము'


విశ్వజనీనమగు ప్రేమయే విశ్వసౌభ్రాతృత్వ మూలము ఇలాంటి పంక్తులు చదువుతుంటే కావ్యం చదవడం లేదు, ఒక మంత్రం జపిస్తున్నట్టు అనిపిస్తుంది. ప్రతి అధ్యాయం ఒక ప్రత్యేక సమస్యను చర్చిస్తుంది. 'ధర్మవిచారణ', 'స్త్రీమహిమ', 'ప్రకృతి వందనం', 'యుద్ధానంతర వేదన' వంటి అధ్యాయాలు స్వతంత్ర వ్యాసాలుగా చదవదగినవి. ఈ నిర్మాణం వల్ల పాఠకుడు అలసిపోడు. ప్రతి అధ్యాయం చివరలో ఒక కొత్త ఆలోచన మిగులుతుంది.

'విశ్వంభర' కావ్య సారం ఇదే. కులం, మతం, జాతి, దేశం అనే కుంపట్లు మనిషి సృష్టించినవే. నిజానికి 'మానవుడే కులం, మానవత్వమే మతం' అని సినారె కృష్ణుడి నోట చెప్పించారు. యుద్ధంలో ఓడిపోయిన కౌరవుల భార్యలను, అనాథ పిల్లలను కృష్ణుడు ఎలా ఆదుకుంటాడో చూపించి, ఓడినవాడు శత్రువు కాదు, మనిషే అనే సందేశం ఇచ్చారు.

నేడు సరిహద్దుల పేరుతో కొట్టుకుంటున్న ప్రపంచానికి ఇంతకంటే పెద్ద సందేశం ఏముంటుంది? కురుక్షేత్రం తర్వాత పాండవులకు అధికారం వచ్చింది. కానీ అధికారం రాగానే మనిషి మారుతాడు. సినారె ఈ ప్రమాదాన్ని కృష్ణుడి ద్వారా హెచ్చరిస్తారు. 'రాజు ధర్మం తప్పితే రాజ్యం నాశనం అవుతుంది' అని స్పష్టంగా చెప్పారు. నేటి రాజకీయ నాయకులు, కార్పొరేట్ అధినేతలు,

### ఆరంభం

నేను పుట్టక ముందే
నెత్తి మీద నీలి తెర
కాళ్ళ కింద ధూళి పొర
ఆ తెరకు అద్దిన అద్దాల బిళ్లల్లో
మిణుగురులు కనురెప్పలు మిటకరించాయి
చిచ్చుముద్దల్లోంచి
చిమ్ముకొచ్చిన పచ్చి వెలుగులు
పాలమీగడల్లా పరుచుకున్నాయి
బురద నవ్వింది కమలాలుగా
పువ్వు నవ్వింది భ్రమరాలుగా
పుడమి కదిలింది చరణాలుగా
జడిమ కదలింది హరిణాలుగా
నీటికి రెక్కలు మొలిచి నింగినందుకుంది
నింగికి అడుగులు కదిలి నేలనందుకుంది
వేయి తోటలను నరికిన చేయి
పూయిస్తుందా ఒక్క పువ్వును
ఉర్వీతలాన్ని వణికించిన శక్తి
ఒక్క హృదయాన్ని జయిస్తుందా...
మనసుకు తొడుగు మనిషి
మనిషికి ఉడుపు జగతి
ఇదే విశ్వంభరా తత్త్వం
ఇదే అనంత జీవిత సత్యం....




అధికారులు - అధికారం ఉన్న ప్రతి ఒక్కరూ చదవాల్సిన పాఠం ఇది. అధికారం అంటే దోచుకోవడం కాదు, భరించడం అని 'విశ్వంభర' అనే పేరే గుర్తు చేస్తుంది.

1990లలోనే సినారె స్త్రీ పాత్రలను ఎంతో ప్రగతిశీలంగా చిత్రించారు. రుక్మిణి ఆదర్శపత్ని, త్యాగమూర్తి అయితే, సత్యభామ తెగువ కలిగిన, ప్రశ్నించే స్త్రీ. సత్యభామ కృష్ణుడితో 'ధర్మం' గురించి వాదిస్తుంది. భర్త మాట వినే బొమ్మ కాదు, స్వతంత్ర ఆలోచన కలిగిన భార్యగా ఆమెను చిత్రించడం సినారె గొప్పదనం. యుద్ధానంతరం విధవలైన స్త్రీల బాధను, వారికి సమాజం ఇచ్చే అవమానాన్ని సినారె కంటతడి పెట్టుకుంటూ వర్ణించారు. 'స్త్రీమహిమ' అధ్యాయం స్త్రీవాద సాహిత్యానికి దీటుగా నిలుస్తుంది.

సినారె కురుక్షేత్ర యుద్ధాన్ని వీరగాథగా చిత్రించలేదు. యుద్ధం తర్వాత మిగిలిన శవాల కుప్పలు,రక్తపు కాలువలు, ఏడుస్తున్న పిల్లలను చూపించి 'యుద్ధం పరిష్కారం కాదు' అని గట్టిగా చెప్పారు. 'గెలిచినవాడు ఎవడు? ఓడినవాడు ఎవడు? రెండు వైపులా తల్లులు ఏడుస్తున్నారు కదా' అనే భావం కావ్యమంతా ప్రతిధ్వనిస్తుంది. నేడు ప్రపంచంలో జరుగుతున్న ప్రతి యుద్ధానికి ఇది వర్తిస్తుంది.

'విశ్వంభర' అంటే భూమిని భరించేవాడు. కాబట్టి భూమి తల్లి. సినారె 'ప్రకృతి వందనం' అధ్యాయంలో చెట్లు, నదులు, పర్వతాలను దేవతలుగా పూజించమన్నారు. 1992లోనే పర్యావరణ విధ్వంసం గురించి ఆందోళన చెంది, 2026లో మనం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్ సమస్యకు ఆనాడే పరిష్కారం సూచించారు. 'ప్రకృతిని దోచుకోకు, పోషించు' అనేది కావ్యంలోని మరో ముఖ్య సందేశం.సంస్కృత పదాలు వాడినా అవి తెలుగు మట్టి వాసన కోల్పోలేదు. కొత్త పదాలు సృష్టించారు. పాత భావాలకు కొత్త రూపం ఇచ్చారు. ఉదాహరణకు 'విశ్వజనీన ప్రేమ' అనే పదబంధం సినారె సృష్టే. ఇది 'సార్వత్రిక'కు సరైన తెలుగు పదంగా నిలిచిపోయింది.

1992లో రాసినా 2026లో కూడా ప్రాసంగికం. యుద్ధం, అధికారం, పర్యావరణం - ఈ మూడు సమస్యలు శాశ్వతం. పురాణాన్ని తీసుకుని నేటి సమస్యలు చర్చించిన తీరు అపూర్వం. ఈ కావ్యం వల్లనే సినారెకు 1996లో జ్ఞానపీఠ్ వచ్చింది. తెలుగువారికి దక్కిన రెండవ జ్ఞానపీఠ్ ఇది.


సోషల్ మీడియా యుగంలో మనం 'లైక్'ల కోసం బతుకుతున్నాం. ద్వేషం, విద్వేషం, ట్రోలింగ్ పెరిగిపోతున్నాయి. దేశాలు సరిహద్దుల కోసం కొట్టుకుంటున్నాయి. ప్రకృతిని నాశనం చేస్తున్నాం.ఇలాంటి సమయంలో 'విశ్వంభర' చదివితే మనకు మూడు విషయాలు అర్థమవుతాయి. కులం కాదు, డబ్బు కాదు, మానవత్వమే పెద్దది. పదవి వచ్చిందని విర్రవీగకు, సేవ చేయి. భూమి తల్లిని దోచుకోకు, కాపాడు అని అంతర్లీన అర్థం ప్రబోధిస్తోంది. సినారె చివరి అధ్యాయంలో చెప్పినట్టు 'ధర్మం అంటే గుడిలో దీపం పెట్టడం కాదు. ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడం. దుఃఖంలో ఉన్నవాడికి ధైర్యం చెప్పడం'.

'విశ్వంభర' ఒక పుస్తకం కాదు.ఇది తెలుగువారి సాంస్కృతిక పరమైన అమూల్యమైన ఆస్తి. ప్రతి ఇంట్లో, ప్రతి లైబ్రరీలో, ప్రతి పాఠశాలలో ఉండాల్సిన గ్రంథం. కవి సినారె ఈ కావ్యం ద్వారా మనకు ఇచ్చిన వరం 'విశ్వహితమే పరమ ధర్మము' అనే సూత్రం. మనం ఈ సూత్రాన్ని పాటిస్తే చాలు, ప్రపంచంలో సగం సమస్యలు తీరిపోతాయి.ప్రతి తెలుగు విద్యార్థి తన జీవితంలో ఒక్కసారైనా 'విశ్వంభర' చదవాలి. చదివి, ఆచరించాలి. అప్పుడే సినారె కలానికి నిజమైన నివాళి.

**- సుధాకర్.ఏ.వి**
9000674747

# ముళ్ళపూడి నవ్వులలో సత్య సందేశం

తెలుగు సాహిత్యంలో హాస్యాన్ని ప్రబోధకంగా, సామాజికంగా, మానవీయంగా మలచిన సృజన శీలుల్లో ముళ్ళపూడి వెంకటరమణ అగ్రగణ్యులు. నవ్వుల్లోనూ జీవన పాఠాలు, మాటల్లోనూ మానవతా విలువలు నిక్షిప్తమై ఉండేలా ఆయన రచనలు సాగేవి. హాస్యాన్ని అపహాస్యంగా కాక, ఆత్మ విశ్లేషణకు దారితీసే సాధనంగా మార్చిన కళాకారుడిగా వెంకటరమణ చిరస్మరణీయులయ్యారు.



1931 జూన్ 28న తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంలో జన్మించిన ఆయన చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయారు. కుటుంబ పోషణ బాధ్యత తల్లిపై పడి, చిన్ననాటి నుంచే జీవితాన్ని సమీపంగా అనుభవించే పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజమండ్రిలో బాల్యం, మద్రాసులో విద్యాభ్యాసం సాగినా - చదువు కన్నా జీవితమే ఆయనకు గొప్ప గురువు అయింది. తెలుగు భాష మీద ప్రేమ, సాహిత్యంపై ఆసక్తి ఆయనను రచయితగా తీర్చిదిద్దాయి.

వెంకటరమణ రచనా ప్రస్థానం చిన్న కథలతో మొదలై, నవలలు, వ్యాసాలు, బాల సాహిత్యం, సినీ సంభాషణలు తదితర రంగాలకు విస్తరించింది. మానవ సంబంధాల సౌమ్యత, మధ్య తరగతి జీవన విశేషాలు, సమాజపు ద్వంద్వ ధోరణులపై హాస్యమయం అయిన లోతైన వ్యాఖ్యానం ఆయన రచనల విశిష్టత. తేటతెల్లమైన భాష, నుడికారంలో నైసర్గిక ప్రవాహం, పాత్రల సహజత - ఇవన్నీ కలగలిసి ఆయన రచనలను అందరికి ఆప్యాయంగా మలిచాయి. 'బుడుగు' అనే చిన్నారి పాత్ర ఆయనకు అజరామర గుర్తింపును తీసుకు వచ్చింది. పిల్లవాడి అమాయకపు దృష్టికోణం ద్వారా పెద్దల ప్రపంచాన్ని అన్వయించడం, వ్యంగ్యంగా కాక తార్కికంగా చూపడం ఆ రచన విశిష్టత. పిల్లలు నవ్వుతూ చదివే కథల్లో పెద్దలకు జీవితాన్ని అర్థం చేసుకునే సందేశాలుండేవి. 'కొసరు కొమ్మచ్చి', 'చింత చిగురు', 'ఇంట్లో పుట్టిన బిల్లు', 'కొత్త జగత్తు', 'అరగంటా అందాల తీన్మార్' వంటి రచనలు కూడా తనదైన హాస్య చిత్రణకు నిలువెత్తు ఉదాహరణలు.

వెంకటరమణ కాలమిస్టుగానూ ఖ్యాతి గాంచారు. ముఖ్యంగా 'ఆంధ్ర జ్యోతి'లో 'రమణక్కి రామాయణం' శీర్షికతో వచ్చిన వ్యాసాలు సామాజిక అంశాలను సరళంగా, వినోదాత్మకంగా సమీక్షించేవి. ఆయన కలం సామాన్యుడి శబ్దానికి ప్రతిధ్వనిలా మారింది. చక్కటి చమత్కారం, వ్యంగ్యం, విలక్షణమైన హాస్య వర్ణన ఆయన శైలిలో అంతర్లీనంగా కలిసి ఉండేది. ఆనందవాణి, ఆంధ్రభూమి, విశాలాంధ్ర వంటి పత్రికల పాఠకులందరికీ ఆయన పేరు సుపరిచితమైంది. వెంకటరమణ సాహిత్య జీవితంలో బాపు పాత్ర అనన్య సామాన్యం. బాపు బొమ్మలకు వెంకటరమణ పదాలు జోడైనపుడు ఆ కలయిక కళాపరంగా, సాహిత్యపరంగా ఒక కొత్త తరహా శైలిని తెలుగు ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ ఇద్దరి అనుబంధం స్నేహానికి, సృజనాత్మకతకు, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచింది. వీరిద్దరి కలయిక వల్లే ఎన్నో బాల సాహిత్య రచనలు, బొమ్మల పుస్తకాలు, ముద్రిత రూపాల్లో వెలుగులోకి వచ్చాయి.

సినీరంగంలో కూడా ఆయన ప్రభావం అంతే విస్తృతమైనది. బాపు దర్శకత్వంలో రూపొందిన 'ముత్యాల ముగ్గు', 'సీతాకోక చిలుక', 'పెళ్లి పుస్తకం', 'స్వర్ణ కమలం', 'రాధాకృష్ణ', 'అభిలాష' వంటి చిత్రాలకు ఆయన రచనలు, సంభాషణలు హృదయాన్ని తాకేలా ఉండేవి. తెలుగు భాషకు ఒదిగిన సంభాషణలు, ముద్దు ముద్దుగా పలికే పద ప్రయోగాలు ఆయన సంభాషణల్లో ప్రధాన ఆకర్షణ. ఆ సినిమాల్లో భావోద్వేగం, హాస్యం, సంస్కృతి అన్నీ కలగలిసి ఒక సౌందర్యాన్ని సృష్టించేవి. ఆయన రచనల్లో హాస్యం ఎప్పుడూ హుందాగా, పరిమితి కోల్పోకుండా, చింతనకు ఆహ్వానం ఇచ్చేలా ఉండేది. ద్వేషం లేకుండా విమర్శించ గలిగిన తీరే ఆయన రచనా శైలికి ఉమ్మడి లక్షణం. హాస్యం అనేది ఓ జ్ఞాన పరమైన ప్రకటనగా రూపాంతరం చెందుతుంది. ఈ తత్వాన్ని ప్రతిపాదించిన రచయితలలో ఆయన ముందు వరుసలో నిలిచారు. తెలుగు సాహిత్యంలో హాస్యాన్ని తక్కువ చేసి చూడడాన్ని ఆయన రచనలు ఖండించాయి. ఆయన రచనల శక్తి - ఒక హాస్యపు పదంతో కన్నీటి కారక సత్యాన్ని కూడా చెప్పగలిగే సామర్థ్యంలో ఉంది. చిన్న కథలు, కాలమ్ వ్యాసాలు, బాల కథలు, సినిమాల సంభాషణలు - అన్ని రూపాల్లోనూ ఆయన తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన రచనా సంపద తెలుగుకు ఒక సాంస్కృతిక సంపద. పాఠకుల హృదయంలో చిరకాలం నిలిచిపోయేలా చేసిన శక్తి ఆయన పదాల్లో, భావాల్లో, హాస్యంలో ఉంది. 2011 ఫిబ్రవరి 24న ఆయన భౌతికంగా కన్ను మూసినా, ఆయన కలం సృష్టించిన సాహిత్యం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ముళ్ళపూడి వెంకటరమణ రచయితగా మాత్రమే కాకుండా, ఒక యుగ కర్తగా, తెలుగు హాస్యానికి ఓ అపూర్వ, అపురూప పాత్రధారుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.తెలుగు పాఠకుల హృదయంలో నవ్వుల వెనక నిగూఢమైన జీవన సత్యాన్ని ప్రతిబింబించిన చిరస్థాయి కాంతివంతమైన కలం - ముళ్ళపూడి వెంకటరమణకే సొంతం.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి.



1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.

సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారథి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలైనవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. '' తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ''భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులైనప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు.

**- ఆర్‌కేఎస్**
9440595494

## జ్ఞాపకాల సమాధులు

కొంతమంది మనుషులు
జీవితపు మట్టిబాటల్లో నడిచి
వెళ్లిపోరు
హృదయాల నేలలో విత్తనాలై రాలి,
అక్షయ అరణ్యాలవుతారు!
వారి మాటలు
కాలపు గాలిలో కలిసిపోవు,
వర్షం తాకిన నేల నుంచి ఎగిసే
మట్టి పరిమళంలా మళ్లీ మళ్ళీ
ప్రతిధ్వనిస్తుంటాయి
కొంతమంది నిష్క్రమణ
ఒక మనిషి దూరం కావడం కాదు
ఇంటి దీపస్తంభం ఆరిపోవడం,
ఆకాశపు నడిబొడ్డున నక్షత్రం
రాలిపోవడం!
వారి జ్ఞాపకాలు
గుండెల్లో నిర్మించిన నిశ్శబ్ద
సమాధులు కావు
ప్రతి కన్నీటి చుక్కలో మొలిచే
అమర పుష్పాల తోటలు!
కాలమనే దొంగ
చిత్రాలను దొంగిలించగలడు,
గొంతు స్వరాన్ని చెరిపేయగలడు
కానీ.. ప్రేమతో చెక్కిన
స్మృతులను తాకలేడు.
వారు లేని ఆ కుర్చీ
ఇంకా వారి స్పర్శ కోసం
ఎదురుచూస్తూనే ఉంటుంది
వారు మూసేసిన ఆ పుస్తకం
ఇంకా వారి వేలిముద్రల
వెచ్చదనాన్ని శ్వాసిస్తూనే
ఉంటుంది!
జ్ఞాపకం అంటే...
మరణానికి వ్యతిరేకంగా మనిషి
ప్రకటించిన అత్యంత గొప్ప
తిరుగుబాటు కవిత!
శరీరాలు మట్టిలో లీనమైపోతాయి,
కానీ మంచితనం...
కాలానికి అందని గుహల్లో
అనంత ప్రతిధ్వనిగా నిలిచి
ఉంటుంది.
కొంతమంది మనుషులు
వెళ్లిపోయాక మరింత విరాట్రూపం
దాలుస్తారు
వారి లేమి ఒక శూన్యం కాదు,
మన ఆత్మలో ఉదయించే మరో
సూర్యుడు!
అందుకే...
ప్రేమించిన వారి కోసం జ్ఞాపకాల
సమాధులు కట్టొద్దు,
వారి మంచితనాన్ని జీవితాల్లో
ప్రతిష్ఠించుకోవాలి!
అప్పుడు వారు
స్మృతుల రాతి ఫలకాలపై నిర్జీవ
అక్షరాలుగా కాదు,
ప్రతి మంచి పనిలో,
ప్రతి ప్రార్థనలో,
ప్రతి హృదయ స్పందనలో,
శాశ్వతంగా జీవిస్తూనే ఉంటారు!


**- యండి. ఉస్మాన్ ఖాన్**

### శ్రీ లాల్ శుక్లా హిందీ నవలాకారుడు

హిందీ భాషలో వ్యంగ్య రచయితగా ప్రసిద్ధి పొందిన శ్రీ లాల్ శుక్లా డిసెంబరు 31, 1925న ఉత్తరప్రదేశ్ లోని లక్నో జిల్లా అత్రౌలిలో జన్మించారు. భారతదేశంలో స్వాతంత్ర్యం తరువాత దిగజారుతున్న నైతిక విలువలకు సంబంధించిన ఇతివృత్తాలను నవలలుగా మలిచిన గొప్ప హిందీ రచయిత శ్రీ లాల్ శుక్లా. ఆయన రచనలు భారతీయ గ్రామీణ, గామీణపట్టణ సమ్మిళిత జీవితాల్లోని లోటుపాట్లను వ్యంగ్యంగా ఎత్తిచూపాయి. 25 పైగా పుస్తకాలు రచించించిన ఆయన రాసిన అత్యుత్తమ రచన 'రాగ్ దర్బారీ' నవల. ఆయన రచనలలో 'ఇల్లు' (మకాన్ ), 'సూనీ ఘాట్ సూర్యుడు'(సూనీ ఘాట్ కాసూరజ్) ,'తొలి మజిలీ' (పెహ్లా పడావ్), 'బిస్రాంపూర్ సాధువు' (బిస్రాంపూర్ కా సంత్) ముఖ్యమైన నవలలు.1954లో మొదలయిన ఆయన సాహిత్య వ్యాపకం హిందీ సాహిత్య ప్రపంచంలో ఒక గొప్ప సాహిత్య కృషికి బీజం వేసింది. హిందీ భాషకు ఆయన చేసిన విశేష సేవలకు గానూ అనేక అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. 1969లో సాహిత్య అకాడమీ అవార్డు ఆయన ప్రసిద్ధ నవల 'రాగ్ దర్బారీ'కి దక్కింది. 2009 సంవత్సరానికి గానూ (అమర్ కాంత్‌తో కలిసి సంయుక్తంగా) భారత ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ పౌర పురస్కారం పొందారు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 'శ్రీ లాల్ శుక్లా స్మృతి ఇఫ్కో సాహిత్య సమ్మాన్' పురస్కారాన్ని రైతుల జీవితాలు, వ్యవసాయం,గ్రామాలను తమ సాహిత్య ఇతివృత్తాలుగా రచనలకు అందిస్తున్నారు. ప్రజల బాధలు అద్దంపట్టేలా గొప్ప సృజన చేసిన శ్రీలాల్ శుక్లా అక్టోబరు 28, 2011న లక్నోలో మరణించారు.

# జ్ఞానపీఠ నవలా సాహిత్య కిరణాలు

పంజాబీ సాహిత్యంలో అమృతా ప్రీతమ్ తర్వాత భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞానపీఠ్ అవార్డు అమృతా ప్రీతం తర్వాత రెండవ పంజాబీ రచయిత గురుదయాల్ సింగ్ రాహి అందుకున్నారు. 1957 లో 'భాగన్వాలే' అనే చిన్న కథతో తన సాహిత్య వృత్తిని ప్రారంభించిన ప్రసిద్ధ గురుదయాల్ సింగ్ రాహి జనవరి10,1933న పంజాబ్ ప్రావిన్సులోని బైని ఫాతేలో జన్మించారు. బాల్యంలో సింగ్ పెయింటింగ్ పట్ల ఆసక్తి కలిగి ఉండే వాడు. కాని క్రమంగా అతను విద్యాభ్యాసనపై తన ఆసక్తిని పెంచుకున్నాడు. 1962లో ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరాడు. పట్టుదలతో ఆయన ఇంగ్లీష్,చరిత్రలో తన బి.ఎ, 1967లో ఎం.ఎ చదివాడు. పంజాబీ విశ్వవిద్యాలయం పాటియా లాలో ప్రొఫెసర్‌గా 1995లో పదవీ విరమణ పొందారు. ఆయన 1964లో 'మార్హి డా దీవా' నవలను ప్రచురించడంతో నవలా రచయితగా గుర్తింపు పొందాడు. పంజాబీ ఫిక్షన్లో మొదటి దళిత హీరో పాత్రను పరిచయం చేసిన నవల ఇది. ఆయన మొత్తం 10 నవలలు, 12 కథల సంపుటాలు, నాటకాలు మరింకా పిల్లల కోసం 9 పుస్తకాలను రచించారు. ఆయన అందుకున్న ప్రముఖ పురస్కా రాలలో జ్ఞానపీఠ్ అవార్డు



1999లో, పద్మశ్రీ పురస్కారం 1998లో,సాహిత్య అకాడమీ అవార్డు1975లో అట్లాగే 1986లో సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు కలవు. గురుదయాల్ సింగ్ పద్మశ్రీ అవార్డు తిరస్కరించే అవకాశాలున్నాయన్న వార్తలు మీడియాలో వచ్చాయి. ఆ వార్తల్ని గురుదయాల్ సింగ్ ఖండించారు. అవార్డుల తిరస్కరణ క్షణికావేశంతో కూడినదిగా అభిప్రాయపడ్డాడు. పేదలు,దళితులు, వెనుకబడిన తరగతుల ప్రజలు కేంద్రంగా రచన చేసిన,జ్ఞానపీఠ పురస్కారం గెలుచుకున్న గురుదయాల్ సింగ్ భటిండాలో ఆగస్టు16,2016న తన 83 సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో మరణించారు.

మళయాల సాహిత్యంలో అత్యంత గౌరవాదరణలు గలిగిన రచయితలలో ఒకరైన ఎమ్.టి. వాసుదేవన్ నాయర్ జూలై 15,1933న కేరళలోని పాలక్కాడ్ జిల్లాలోని కుడల్లూర్ గ్రామంలో జన్మించారు. ఎమ్టి సాహిత్య కృషి వైవిధ్య భరితమైనది. నవలలు, కథానికలు, స్క్రీన్‌ప్లేలు, యాత్రా రచనలు, సాహిత్య విమర్శ మరియు పిల్లల పుస్తకాలు వంటివి ఇందులో ఉన్నాయి. ఆయన కథలలో చాలా వరకు నాయర్ కుటుం బాల దుస్థితిని ప్రతిబింబిస్తాయి. 1950-1990ల మధ్య కాలంలో ఆయన ఇరవైకిపైగా కథానికల సంపుటాలను రచించారు. ఆయన రచనల సారాంశం చూస్తే 'స్వయంగా అనుభవించే వేదన' ఉంటుంది. 'నాలఅఊట్టు', 'కాలం', 'అసురవిత్తు', 'మంచు', 'రండమూళం', 'విలపయాత్ర', 'అరబి పొన్ను' (ఎన్.పి. మహమద్‌లో కలిసి రాసినది), 'పాతిరావుమ్ పకల్ వెలి చవుమ్' వంటివి ఆయన రాసిన నవలలు. దాదాపు 18 కథా సంకలనాలు అతని పేరు మీద ఉన్నాయి. 1996లో జ్ఞానపీఠం అవార్డును గెలుచుకున్నారు. 1985లో 'రండమూజం' వాయలార్ అవార్డును, 'స్వర్గం తురక్కున్న సమ యం' 1986లో కేరళ సాహిత్య అకాడమీ అవార్డును కైవసం చేసుకుంది. 'కలాం' 1970లో కేంద్ర సాహిత్య అకాడమీ, 'నాలుకెట్టు'కి కేరళ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఎమ్.టి2005లో 'పద్మభూషణ్' అందుకు న్నారు. వాసుదేవన్ నాయర్ డిసెంబర్ 25,2024న కేరళలోని కోజికోడ్ లో తుదిశ్వాస విడిచారు.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871

# కోణం జలాశయంలో నీటి సంక్షోభం

- రైతుల భవితవ్యం ప్రశ్నార్థకం
- గేట్ల మరమ్మతుల్లో జాప్యం..
- ఖరీఫ్ సాగుపై నీలినీడలు

**అనకాపల్లి చీడికాడ జూన్ 28 మనం న్యూస్** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోణం జలాశయం ప్రస్తుతం నీటి కొరతతో అల్లాడుతోంది. ఒకప్పుడు ఆయకట్టు రైతులకు జీవనాధారంగా నిలిచిన ఈ జలాశయం నేడు అడుగంటిన నీటితో వెలవెలబోతోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన వేళ జలాశయంలో తగినంత నీటి నిల్వలు లేకపోవడం, మరోవైపు గేట్ల మరమ్మతు పనులు పూర్తికాకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. దాదాపు ఆరు నెలల క్రితం జలాశయ గేట్ల మరమ్మతుల కోసం పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన తరువాత కూడా పనులు కొనసాగుతుండటంతో వర్షపు నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే అవకాశం కోల్పోతున్నామని అంటున్నారు. కోణం జలాశయం కింద సాగు చేసే వందలాది మంది రైతులు ప్రస్తుతం వరి నాట్లు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పటికీ సాగునీటిపై స్పష్టత లేక రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి గేట్ల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో జలాశయంలో నీటిని నిల్వ చేయలేకపోతే ఖరీఫ్ సాగు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జలాశయం పరిస్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. కోణం జలాశయం సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతాంగం ఆందోళన బాట పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి

# వై ఎస్ షర్మిల రెడ్డితో ప్రియాంక దండి భేటీ



కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఆదివారం ఏపీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డితో హైదరాబాద్ లో ఆమె నివాసం లోటస్ పాండ్ లో భేటీ అయ్యారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు వివిధ పార్టీల తాజా మాజీ కార్పొరేటర్లను,ఇతర పార్టీల నాయకులను, కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులను తిరిగి పార్టీలోకి ఆహ్వానించాలని షర్మిల సూచించారు.

# భక్తులను అభయపరచిన శ్రీ పద్మావతి అమ్మవారు

- గజవాహనంపై సిరుల తల్లి దివ్య మంగళ విహారం



**తిరుపతి రూరల్ జూన్28మనం న్యూస్:** తిరుచానూరులో జరుగుతున్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారు పద్మ పుష్కరిణిలో తెప్పపై విహరించి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పద్మ పుష్కరిణి వద్దనున్న నీరాడ మండపంలో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు.సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన తెప్పోత్సవంలో అమ్మవారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు అభయప్రద దర్శనం ఇచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సోమవారం తెప్పోత్సవాలకు మహా పూర్ణాహుతి జూన్ 29, సోమవారం వార్షిక తెప్పోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారు పద్మ పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించనున్నారు. అనంతరం గరుడ వాహనంపై అమ్మవారు మాడవీధుల్లో విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో డా. ఎం. శరత్, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్లు రమేష్, సురేష్, ముని చెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీ శ్రేణుల దాడికి గురైన వైయస్సార్సీపీ ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు

- తిరిగి వారిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించడం దారుణం.
- పంటలకు కనీస మద్దతు ధర కల్పనలో విఫలైమన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర రైతాంగాన్ని నిలువునా ముంచుతున్న చంద్రబాబు
- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం.



**విశాఖపట్నం.జూన్ 28 మనం న్యూస్** అమరావతిలో పర్యటించిన వైయస్సార్సీపీ ప్రజాప్రతినిధులపై టీడీపీ శ్రేణులు జరిపిన దాడిని శాసనమండలి విపక్షనేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఆటవిక పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో జరుగుతున్న భారీ అవినీతి ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఈ రకమైన అక్రమ దాడులకు, కక్షసాధింపు కేసులకు పాల్పడుతోందని ఆయన ధ్వజమెత్తారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫలమై, సంపద సృష్టి పేరిట బీచ్లలో బార్లను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర సంస్కృతిని నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..

**వైయస్సార్సీపీ నేతల దాడి ఆటవిక పాలనకు నిదర్శనం**

అమరావతి ప్రాంతంలో తాము పడుతున్న ఇబ్బందులను, అనుభవిస్తున్న కష్టాలను స్వయంగా చూడాలని అక్కడి రైతులు ఆహ్వానించడంతోనే వైయస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు కొండవీడు ప్రాంతానికి వెళ్లారు. అయితే మార్గమధ్యంలో టీడీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుని రాళ్లతో దాడికి దిగారు. కార్లను ధ్వంసం చేయడమే కాకుండా, నాయకులపై హత్యా ప్రయత్నం చేశారు. రక్షణగా ఉన్న పోలీసులపై సైతం దాడులు చేయడం రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతిభద్రతలకు సజీవ నిదర్శనం. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం కాకుండా ఆటవిక పాలన రాజ్యమేలుతోంది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

# అన్నవరంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**అన్నవరం, జూన్ 28, మనం న్యూస్. :** కాకినాడ జిల్లా అన్నవరం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని మొత్తం ఏడు కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. గ్రామంలోని వేలంపేట రామాలయం, రావిచెట్టు సెంటర్, జిల్లా పరిషత్ హైస్కూల్, ఆర్టీసీ కాంప్లెక్స్, కొత్తపేట, బీసీ కాలనీ, జాతీయ రహదారిపై ఉన్న నమూనాలయం, కొండపై ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వేలంపేట రామాలయం కేంద్రంలో 294 మంది, బీసీ కాలనీలో 64 మంది, కొత్తపేటలో 119 మంది, జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రంలో 75 మంది, జాతీయ రహదారిపై ఉన్న నమూనాలయం వద్ద 10 మంది, కొండపై 190 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అన్ని కేంద్రాల్లో తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పర్యవేక్షించారు. ఏఎన్ఎం సుభద్రతో పాటు ఆశా వర్కర్లు సూర్యకళ, కృష్ణవేణి తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంతో పాటు తల్లిదండ్రులకు పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు ముమ్మరం చేయాలి

- జ్వరాల కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి తక్షణ చికిత్స అందించాలి
- ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులతో సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**విశాఖపట్నం, జూన్ 28 :** వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికెన్గున్యా, వైరల్ జ్వరాలు తదితర సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని జిల్లాలు ముందస్తు కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో యాక్టివ్ సర్వైలెన్స్ నిర్వహిస్తూ జ్వరాల కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి, తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఆదివారం విశాఖపట్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో ఆరోగ్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపట్టి జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని ఆదేశించారు.

# సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల నేపథ్యంలో నిర్ణయం : జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, జూన్ 28 :** సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జూన్ 30న విశాఖపట్నంలో భారత రాష్ట్రపతి పర్యటన జరగనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగా అధికారులు అందుబాటులో ఉండరని, ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ వారానికి తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# న్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పక్కాగా చేపట్టండి

- క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, జూన్ 28 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా సేకరిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను అత్యంత కచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఫారాన్ని నిశితంగా పరిశీలించి డిజిటలైజ్ చేయాలని సూచించారు. హెల్ప్ డెస్కుల ద్వారా ఓటర్లకు నాణ్యమైన సేవలను అందించాలని, వారి సందేహాలను నివృత్తి చేసి సహకరించాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం కలెక్టర్ బాలయ్య శాస్త్రి లేఅవుట్లోని ఓ అపార్ట్మెంట్లో జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలు, ఇతర అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అంశాలపై ఆరా తీశారు. అనంతరం సూర్యాబాగ్ జోనల్ కార్యాలయంలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను, హెల్ప్ డెస్కుల నిర్వహణ తీరును పరిశీలించారు. సాంకేతిక సిబ్బంది నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించి, నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ను మరింత వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జోనల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి బీఎల్వోలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించిన ఫారాలను ఎలాంటి ఆలస్యం లేకుండా డిజిటలైజ్ చేసి సంబంధిత పోర్టల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

# పోలియో రహిత భారతాన్ని కాపాడేందుకే వ్యాక్సినేషన్ కొనసాగింపు

- పల్స్ పోలియో జాతీయ దినోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- విశాఖలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి చిన్నారులకు డ్రాప్స్ వేసిన మంత్రి

**విశాఖపట్నం, జూన్ 28 :** పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి ఏడాది పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివారం విశాఖపట్నంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధి భవానీ గార్డెన్స్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. భారతదేశంలో 2011 నుంచి, ఆంధ్రప్రదేశ్లో 2008 నుంచే పోలియో వైరస్ పూర్తిగా నిర్మూలించడమైనదని, అయినప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాల్లో ఇప్పటికీ పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు ప్రతి ఏడాది పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇందుకోసం 60 లక్షల పోలియో వ్యాక్సిన్ డోసులను సిద్ధం చేసి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఎంఎల్హెచ్పీలు తదితరులు కలిపి 1.33 లక్షల మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని వినియోగిస్తున్నామని చెప్పారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్



**అనంతపురం , కలెక్టరేట్ జూన్ 28:** మనం న్యూస్: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం కమలానగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలియోరహితసమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాం తం రక్షిస్తాయన్నారు. భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర వైద్యారోగ్య శాఖలు ఐదు సంవత్సరాల లోపు పిల్ల లందరికీ ప్రాణాంతక వ్యాధి నుండి శాశ్వత రక్షణను అందించడానికి ప్రత్యేక పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్..హెచ్ఆర్ఎస్ అవుతుంది



- మంత్రి కోమటిరెడ్డి జోస్యం

**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి):** నిన్న టీఆర్ఎస్, ఇవాళ బీఆర్ఎస్.. అదే పార్టీ రేపు హెచ్ఆర్ఎస్ అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జోస్యం చెప్పారు. నల్గొండలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ హెచ్ఆర్ఎస్ అంటే హరీశ్రావు రాష్ట్ర సమితి అని అర్థమని వివరించి చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల మూసీ కష్టాలు త్వరలోనే తొలగుతాయని, మూసీ పునరుజ్జీవంతో జిల్లాలో కాలుష్యాన్ని తగ్గిస్తామని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, అంతకుముందు కిరణ్కుమార్రెడ్డి నల్గొండ జిల్లాకు నిధులు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఇప్పుడిప్పుడే నిధులు వస్తున్నాయన్నారు. నల్గొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు ''హ్యామ్ రోడ్లకు టెండర్లు పిలవకముందే అవినీతి జరుగుతోందంటూ మాజీ మంత్రి హరీశ్రావు ఆరోపించారని, పూటకో పేరు మార్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తోందని ఎద్దేవ చేశారు. కేసీఆర్ పదేళ్లపాటు నల్గొండ జిల్లాను మోసం చేశారని, గతంలో కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు కట్టిస్తామని మాటతప్పారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదని, కేసీఆర్ పదేళ్లపాటు రేషన్కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తోందని, రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇచ్చే ప్రభుత్వం మరొకటి లేదన్నారు. ప్రతి గ్రామంలో 30-40 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, ఆయా ఇళ్లకు రూ.5లక్షల చొప్పున అందిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 సీట్లనూ గెలుస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎల్ఏలే కీలకం

- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) అత్యంత కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో బిఎల్ఏ లు, వార్డు ఇన్చార్జిల పాత్ర, రాబోయే స్థానిక సంస్థల్లో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలను గురించి వివరించారు. ఎన్నికల నిర్వహణలో బూత్ స్థాయి వ్యవస్థే పార్టీ విజయానికి బలమైన పునాది అవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు మీ ద్వారానే నడిపిస్తామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని సూచిస్తూ, ప్రతి బీఎల్ఏ తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టరు ఇంఛార్జిలు పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ కౌన్సిలర్లు టొకశాల హనుమంతు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా, బుదురు తిప్పేస్వమి, భలే శంకర్,గుద్దిటి లోకేష్, రావుత్ రాజశేఖర్,ఎల్లప్ప, నాగరాజు నాయక్, జమీల్ ఖాన్,డబ్బిడి శివ,కావలి రవి తదితరులు పాల్గొన్నారు.




# గాంధీభవన్ 'ప్రజలతో ముఖాముఖి' కమిటీ



**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** గాంధీభవన్లో ప్రతి బుధవారం మంత్రులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీపీసీసీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇంచార్జిగా పార్టీ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్ రావు, కన్వీనర్గా మద్దుల గాల్ రెడ్డిని నియమిస్తూ మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా హైమావతి, మద్దెల సంతోష్ ముదిరాజ్, వంశీకృష్ణ పెండ్యాల నియమితులయ్యారు. మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. అంతేకాకుండా, ప్రజలు ఇచ్చే అర్జీలపై సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి తుది చర్యలు తీసుకునేలా ఈ కమిటీ పనిచేస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# అన్నవరంలో వ్రతాలకు సంప్రదాయ వస్త్రధారణ ఎక్కడ?

- **నిబంధనలు ఉన్నా అమలులో నిర్లక్ష్యం..!**

**అన్నవరం, జూన్ 28, మనం న్యూస్ :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో నిర్వహించే వ్రతాలు అత్యంత పవిత్రమైనవిగా, శాస్త్రోక్తమైనవిగా భక్తులు భావిస్తారు. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం వ్రతం నిర్వహించే దంపతులు తప్పనిసరిగా సంప్రదాయ వస్త్రధారణలో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు అమల్లో ఉన్నాయి. పురుషులు పంచె, ఉత్తరీయం ధరించగా, మహిళలు చీరతోనే వ్రతంలో పాల్గొనాలని దేవాదాయ శాఖ కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, దేవస్థానం ఈవో కూడా సంబంధిత అధికారులకు వాటిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆదేశాలు అమల్లోకి వచ్చిన తొలి రోజుల్లో అధికారులు క్యాలెన్లు, వ్రత మండపాల వద్ద






ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టారు. అయితే ప్రస్తుతం పర్యవేక్షణ సడలిపోవడంతో చాలామంది భక్తులు ప్యాంట్లు, షర్టు, డ్రెస్సులు వంటి సంప్రదాయేతర దుస్తులతోనే వ్రతాలు నిర్వహిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. విధుల్లో ఉన్న కొంతమంది ఉద్యోగులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమ య్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. హిందూ ఆగమ శాస్త్రాల ప్రకారం దేవతారాధన, యజ్ఞాలు, వ్రతాలు వంటి పవిత్ర కార్యక్రమాల్లో శుచిత్వం, సంప్రదాయ వస్త్రధారణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. పంచె, చీర వంటి సాంప్రదాయ దుస్తులు వినయం, పవిత్రత, ఆధ్యాత్మిక ఏకాగ్రతకు ప్రతీకలుగా భావిస్తారు. అందుకే ప్రముఖ దేవాలయాల్లో శాస్త్రోక్త పూజల సమయంలో ఈ విధమైన వస్త్రధారణను తప్పనిసరి చేస్తున్నారు. భక్తులు కూడా స్వామివారి అనుగ్రహం కోసం ఎంతో భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించుకునే సమయంలో దేవస్థానం నిర్దేశించిన నిబంధనలను స్వచ్ఛందంగా పాటించడం తమ బాధ్యతగా భావించాలని ఆధ్యాత్మిక వర్గాలు సూచిస్తున్నాయి. అలాగే అధికారులు కూడా నిబంధనలు అందరికీ సమానంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయప డుతున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలు, దేవస్థానం ఈవో ఆదేశాలు కచ్చితంగా అమలైతే అన్నవరం క్షేత్రంలోని వ్రతాల పవిత్రత, శాస్త్రోక్త సంప్రదాయం మరింత పరిరక్షించబడుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ప్రకటించడం మాత్రమే కాకుండా, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అప్పుడే ఆలయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నేడు పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ

- **జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం జూన్ 28: మనం న్యూస్:** జూన్ 29 వ తేదీ సోమ వారం కలెక్టరేట్ లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక మీకో సం.పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెనల్ సిస్టం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న ట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఅర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతు న్నున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టరేట్, గోదావరి భవన్ నందు డివిజన్, మునిసి పల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తార న్నారు. అదేవిధంగా డివి జనల్, మండల స్థాయిలో రెవెన్యూ క్లినిక్ లు నిర్వ హించనున్న ట్లు వివరిం చారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్ లలో అందజేయాలని సూచించారు. అర్జీదా రులు తమ అర్జీలను మీకోసం .ఏపీ .గోవ్ .ఇన్ వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవ చ్చని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆ ప్రక టన ద్వారా సూచించారు.

# మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం



**కాట్రేనికోన జూన్ 29 మనం ప్రతినిధి:** నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమం కాట్రేనికోన మండలం , పల్లంకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క పరిధిలో ఉన్నా ప్రతీ సచివాలయం నందు ఉన్నా 1893, కాట్రేనికోన పి హెచ్ సి పరిధిలో ని 0-5 సంవత్సరాల పిల్లలు అందరకి ఈ చుక్కలా మందు వేసే ఈ కార్యక్రమాన్ని కాట్రేనికోన లో ఏ ఎం సి చైర్మన్ ఓ భాగ్య శ్రీ, తహసీల్దార్ రవి కిరణ్, నాగిడి నాగేశ్వరావు, గ్రంధి నానాజీ, కందికుప్ప లో ఆకాశం శ్రీనివాస్ ప్రారంభించారు ఈ పల్స్ పోలియో కార్యక్రమం 3 రోజులు జరగనున్నది మొదటి రోజు మొదటి రోజు కేటాయించిన బూత్ నందు రెండొవ రోజు ఇంటింటికి ముడవో రోజు కూడా ఇంటింటికి వెళ్లి పూర్తి స్థాయిలో పిల్లలందరికి ఈ చుక్కలా మందు అందేలా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు తమ వంతు కృషితో పల్స్ పోలియో కార్యాక్రమం లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ లిఖిత, డాక్టర్.పి. నీలిమ డాక్టర్ బి. రోజా సూపర్వైజర్స్ ఐ. వైడుర్యం యం. క్రాంతి కుమార్, మోకా అప్పాజీ, వాసంశెట్టి రాజేశ్వరరావు, మోకా బాల ప్రసాద్, వి హెచ్ ఎస్ లు, ఏ ఎన్ ఎం లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం చేపట్టిన వీఆర్వో పై చర్యలు తీసుకోండి

- **జిల్లా కలెక్టర్‌కి మరోసారి ఫిర్యాదు**

**శంఖవరం, మనం ప్రతినిధి:** వైష్ణవి మాన్యం కాలనీలో వీఆర్వో తిరుమలనీడి సీతారాం అక్రమ భవన కట్టడాలపై ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో, కాకినాడ జిల్లా కలెక్టర్ శనివారం నిర్వహించిన వన్ మంత్,వన్ విలేజ్,ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో కొంతంగి వీఆర్వో సీతారాం పై చర్యలు చేపట్టాలని మరొక్కసారి ఫిర్యాదు చేయడం జరిగిందని సామాజిక ఉద్యమ నేత గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. శంఖవరం మండలం కొంతంగి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేయుచున్న తిరుమలనీడి సీతారాం తను వీఆర్వో శంఖవరం గ్రామ బాధ్యతలు నిర్వహించే సమయంలో రెవెన్యూ చట్టమైన అసైన్డ్ చట్టాన్ని దుర్వినియోగంచేసి 1987వ సంవత్సరంలో



బిసి మహిళకు ఇచ్చిన ఎస్ట్సన్మెంట్ పట్టా భూమి ఆక్రమించి సీతారాం తల్లి పేరున ఆర్ సి సి స్లాబ్లులతో 2 అంతస్తుల భవనం ఆక్రమంగా నిర్మించారని సామాజిక ఉద్యమ నేత గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుడు మేకల కృష్ణ ఆరోపించారు. ఓ టి ఎస్ చట్టన్ని వన్ టైం సెటిల్మెంట్ దుర్వినియోగపరిచి విఆర్వో సీతారాం తల్లి గారికి 1987 సంవత్సరంలో సర్వే నెంబరు 8/2 నందు పట్టా ఇవ్వకపోయినా పట్టా ఇచ్చినట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించి ఓటిఎస్ చట్టంలో అనగా 1983 నుంచి 2011 సంవత్సరంలో అసైన్మెంట్ పట్టాగలవారికి పది రూపాయలు చెల్లించి వారికి శాశ్వత పట్టాలను మంజూరు చేయడం జరిగిందని, కానీ తిరుమలేడి సీతారామం 2015 వ సంవత్సరంలో తొండంగి మండలం నుండి శంఖవరం మండలం కి బదిలీపై వచ్చారు.అటువంటిప్పుడు ఓ టి ఎస్ చట్టం ఏ విధంగా తన తల్లి కి వర్తిస్తుందని అధికారులకు ఫిర్యాదు చేశారు.

పైన పేర్కొన్న 2 రెవెన్యూచట్టాలను ఉద్దేశికపూర్వకంగా తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పుడు ధృవీకరణ పత్రాలతో బీసీ మహిళ అసైన్మెంట్ పట్టాను ఆక్రమించిన వీఆర్వో సీతారాం కొద్ది రోజుల క్రిందట పెద్దాపురం ఆర్డీవో కి, శంఖవరం తహశీల్దారు కి ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ మరియు అధికారులు దీనిపై విచారం జరపమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోనేరు రంగారావు కమిటీ వారిని నియమించడం జరిగింది. డిప్యూటీ కలెక్టర్ రెండు మార్లు శంఖవరం గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టగా ఇప్పటికి తిరుమలనీడి సీతారాం పై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ విషయమై గతంలో మే 27వ తారీఖున 2వసారి కూడా స్వయంగా,రిజిష్టర్ పోస్టు ద్వారా కలెక్టరు కాకినాడ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి వీఆర్వో సీతారం పై చర్యలు తీసుకోలేనందున 3వ సారి శనివారం ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో కాకినాడ జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న వన్ మంత్,వన్ విలేజ్,ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో కొంతంగి వీఆర్వో సీతారాం పై చర్యలు తీసుకోమని మరొక్కసారి ఫిర్యాదు చేయడం జరిగిందని, జిల్లాస్థాయి అధికారుల దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# అంతర్గత బదిలీలు 44 మందికే పరిమితమా..?

- **మిగిలిన ఉద్యోగుల పరిస్థితిపై చర్చ.!**

**అన్నవరం, జూన్ 28,మనం న్యూస్:** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఇటీవల చేపట్టిన అంతర్గత బదిలీలు పారదర్శకంగా జరిగాయని ప్రశంసలు వస్తున్నప్పటికీ, మరోవైపు అవి 44 మంది ఉద్యోగులకే పరిమితమవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవస్థానంలో మొత్తం శాశ్వత ఉద్యోగుల సంఖ్య సుమారు 250 మంది వరకు ఉన్నట్లు సమాచారం. అయితే అంతర్గత బదిలీల జాబితాలో కేవలం 44 మంది పేర్లు మాత్రమే ఉండటంతో, మిగిలిన ఉద్యోగులను ఎందుకు బదిలీల పరిధిలోకి తీసుకురాలేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని విభాగాల్లో ఉద్యోగులు చాలా కాలంగా ఒకే స్థానంలో



కొనసాగుతున్నారని, వారిని కూడా విధి నిర్వహణ అవసరాలకు అనుగుణంగా ఇతర విభాగాలకు మార్చాల్సిన అవసరం ఉందని స్థానికులు, గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలంటే బదిలీలు ఒకే విడతలో కాకపోయినా, దశలవారీగా అందరికీ వర్తించేలా చేపట్టాలని సూచిస్తున్నారు. ఇప్పటికే చేపట్టిన బదిలీలను చాలామంది స్వాగతిస్తున్నప్పటికీ, మిగిలిన ఉద్యోగుల విషయంలో దేవస్థానం యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. రెండో విడత బదిలీలు ఉంటాయా? లేక ప్రస్తుతం జరిగిన ప్రక్రియతోనే ముగిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్గత బదిలీలపై పూర్తి స్పష్టత ఇవ్వాలని, ఏ ప్రాతిపదికన 44 మందిని ఎంపిక చేశారో, మిగిలిన ఉద్యోగులపై భవిష్యత్తులో ఎలాంటి చర్యలు ఉంటాయో దేవస్థానం అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్యోగులందరికీ సమాన న్యాయం జరిగేలా పారదర్శక విధానాన్ని కొనసాగిస్తేనే ఈ ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# శంఖవరం మండలంలో యజ్ఞంలా కొనసాగిన పల్స్ పోలియో ఉద్యమం...!

- **లాంఛనంగా ప్రారంభించిన రాజకీయ నేతలు..**

**శంఖవరం జూన్ 28 మనం ప్రతినిధి:** మండలంలో శంఖవరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ , ఇరువురి సారథ్యంలో జాతీయ పల్స్ పోలియో 2026 కార్యక్రమ ఉద్యమం ఓ యజ్ఞంలా కొనసాగింది. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు చిన్నారి పిల్లల్లో కొందరికి కొన్ని కేంద్రాల్లో శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు, తెలుగు దేశం రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి పర్వత సురేష్, ప్రభుత్వ వైద్యులు సౌమ్యశ్రీ, శ్రీరామ్ రాజీవ్ కుమార్, మరికొన్ని చోట్ల కేంద్రాల్లో పంచాయతీల ప్రత్యేక అధికార్లు పల్స్ పోలియో చుక్కల మందును వేసి కార్యక్రామాలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు అవసమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఒ మేరీ మణి, హెచ్ వి వెంకట్ లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, బుర్ర వాసు, చింతామనీడి కుమార్, బుర్ర లచ్చబాబు, పిల్లా గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ సిహెచ్ రాజశేఖర్, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, హెచ్ఎస్ రామకృష్ణ,రామరాజు, ఓ ఎస్ పి. కనకారావు, ఏఎన్ఎం గ్లోరీ, సుగుణ,పి. పార్వతి, ఆనంత, ఆశ వర్కర్లు జక్కల సునీత, నూక రత్నం, జక్కల సూర్యకాంతం, కోగూరి నాగమణి, అంగన్వాడి సిబ్బంది జి. బుల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.




# పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ విప్ దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం,జూన్ 28,మనం న్యూస్.:** ఐపోలవరం మండలం కేశనకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమం డాక్టర్ ఎం ఎస్ రాజేష్ బాబు మరియు డాక్టర్ ఉమా నాగవర్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐ. పోలవరం పంచాయతీ భాణాపురం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రంను శాసనసభ విప్ మరియు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అదనపు జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ భరత లక్ష్మీ కొమరగిరి కోలావారిమెరకలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎంఎస్ రాజేష్ బాబు, డాక్టర్ ఉమా నాగవర్ష, హెల్త్ సూపర్వైజర్ కాటాడి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూటు సూపర్వైజర్ జివిఎల్ నారాయణ మరియు ఎస్ శ్రీనివాస్, మొబైల్ సూపర్వైజర్ కాటాడి రమేష్, హెల్త్ అసిస్టెంట్స్ సిహెచ్ గణేష్ గౌడ్ మరియు ఎం రమేష్ ఎమ్ ఎల్ హెచ్ పీ లు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో 98% పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

# ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వేసి పోలియోపై శాశ్వత విజయం సాధిద్దాం

- **పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కుటుంబం బాధ్యత**
- **ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పోడూరు జూన్ 28 మనం న్యూస్ :** పోలియోపై సాధించిన విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి ప్రతి పల్స్ పోలియో విడతలో తప్పనిసరిగా రెండు చుక్కలు వేయించాలని. పోలియో రహిత భారతదేశాన్ని కాపాడే బాధ్యత ప్రతి తల్లిదండ్రిపైనా ఉందని.ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించాలి.ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడడమే మనందరి కర్తవ్యం అని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికీ, కొన్ని దేశాల్లో ఇప్పటికీ పోలియో వ్యాధి కొనసాగుతున్నందున తిరిగి మన దేశంలోకి ప్రవేశించకుండా ముందస్తు రక్షణ చర్యగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.పోలియోపై దేశం సాధించిన విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టాలంటే ప్రతి చిన్నారికి ప్రతి విడతలో పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ డి. సుప్రజ, డాక్టర్ శ్రీ వాసవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, జిల్లా నాయకులు రుద్రరాజు రవి రాజు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొంతు కాశి విశ్వనాథం, మాజీ ఆసుపత్రి అభివృద్ధి సంఘం అధ్యక్షురాలు రుద్రరాజు సుజాత, సహకార సంఘం అధ్యక్షులు డి. పురుషోత్తముడు, మాజీ ఉపసర్పంచ్ శిలాబోయిన జయరామకృష్ణ, తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షులు బొక్క సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కవురు ఈశ్వరరావు, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి కె.బి.కె.ఎస్. రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె. సత్యనారాయణతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకు పోరాడుతా



**యు.కొత్తపల్లి జూన్ 28 ( మనం న్యూస్):** రమణక్కపేట గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీరామ శంకరిని బిడ్డలు పుట్టలేదని భర్త వదిలేయడంతో భర్త ఇంటి వద్ద గత కొద్ది రోజులుగా ధర్నా చేస్తుంది తనకు న్యాయం జరిగే వరకూ పోరాడతానని చావు రేవు భర్త ఇంటి వద్ద తేల్చుకుంటారని ఆమె ఆదివారం తెలిపారు పిల్లలు పుట్టడం లేదని భర్త మురళి రెడ్డి వేరే యువతని పెళ్లాడి మోసం చేయడం దానిపై నాగులపల్లి లో అత్తవారి ఇంటిముందు గత రెండు రోజులుగా బయటయించి న్యాయం చేయాలని కోరుతుంది ఆమె రెండు కాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలుపుతుండడంతో గ్రామస్తులు ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మురళి రెడ్డి దగ్గర బంధువు కావడంతో తమ బంధువులే పిల్లలు పుట్టడం లేదని తన భర్తకు వేరే అమ్మాయితో పెళ్లి జరిపించారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని శ్రీరామ శంకరి తెలిపారు

# కేవలం రెండు చుక్కలు జీవితాంతం రక్షణ

**యు.కొత్తపల్లి జూన్ 28 (మనం న్యూస్):** పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని కొత్తపల్లి గ్రామ జనసేన నాయకుడు సాన నాగు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పోలియో నిర్మూలన మనందరి బాధ్యత' అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతుల నోట్లో మట్టి కొడుతున్న పవన్ కళ్యాణ్

- **30తేది చల్లో విజయవాడ మహాధర్నకు రైతులు వేలాదిగా తరలిరండి**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు**

**యు.కొత్తపల్లి జూన్ 28 ( మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్తంగా రైతుల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆదివారం సర్పవరం, పండూరు, తమ్మవరం, కొమరగిరి గ్రామాల్లో సిపిఐ నాయకులు పర్యటించి కరపత్రాలు పంచారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ రైతు కౌలు రైతులుసమస్యల మీద విజయవాడలో ధర్నా చౌక్ దగ్గర చెబట్టిన రైతుమహాధర్న కార్యక్రమం జయప్రదం చేయాలని మధు పిలుపునిచ్చారు. కొమరగిరి రైతులుభూమి సర్వే నెం 121,122 సర్వే నెంబర్లల20 ఎకరాలు భూమి దేవుడుపేరుతో కబ్జా చేయాలని చూస్తున్నారని దీని వెనుక పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అనుచరుల హస్తం ఉందని ఆరోపించారు విజయవాడ మహాధర్నా అయిన తర్వాత రైతు భూములు పై భారీ స్థాయిలో ఉద్యమం చేపడుతున్నామని తెలిపారు కొమరగిరిరైతుల సమస్యను స్పదించకపోతే భారిస్థాయిలోఉద్యమం చెబడతామని హెచ్చరించారుఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఐ పిఠాపురం నియోజక వర్గ కార్యదర్శి సాకా రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస రావు, రైతులు కేసపోయిన గోవిందు గొల్లపల్లి సత్యనారాయణ గొల్లపల్లి కృష్ణ సిహెచ్ లక్ష్మణ్ రెడ్డి చింత అప్పయమ్మ తదితరులు పాల్గొన్నారు



# పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చెయ్యండి

- **ప్రత్తిపాడు బిఎస్పి నేత గునపర్తి అపురూప్**
- **పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన బీఎస్పీ నేత**

**శంఖవరం జూన్ 28 మనం ప్రతినిధి:** ప్రత్తిపాడు నియోజకవర్గంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్




గునపర్తి అపురూప్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల శంఖవరం అంబేద్కర్ కాలనీలో ఆదివారం 'పల్స్ పోలియో' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎస్పి నేత గునపర్తి అపు.రూప్ కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఏదైనా కారణంతో పోలియో కేంద్రల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గ్లోరీ,పి. పార్వతి, ఆశ వర్కర్లు జక్కల సూర్యకాంతం, కోగూరి నాగమణి, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెండ్లికి రూ. 20వేల ఆర్థిక సహాయం అందించిన ముదునూరి

**శంఖవరం జూన్ 28 మనం ప్రతినిధిః** నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాలు మరియు నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం లో ముదునూరి ముందజం ఉన్నారని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను నేరుగా చూస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ముదునూరి పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామానికి చెందిన భీమవరపు సత్తిబాబు కుమార్తె భవాని వివాహ వేడుకకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్



ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు హాజరై వధువు భవాని ని ఆశీర్వదించారు. అనంతరం ఆ నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చులు నిమిత్తం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పెళ్లి ఇంటికి భారంగా మారుతున్న ఈ రోజుల్లో ముదునూరి ఆర్థిక సహాయనికి వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు మండలం ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి, కోలా తాతబాబు, కోన బాబ్జి, గోనగాని రామకృష్ణ, భీమవరపు వారి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శశి మేఘనకు ఘనంగా సత్కారం

**అమలాపురం జూన్ 28 మనం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం విజయవాడలో ఆదివారం నిర్వహణలో మార్చి 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లలో 26 జిల్లాలలో ప్రథమ స్థాయి లో మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సత్కరించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా నుండి 598 మార్కులు సాధించిన పడవల శశి మేఘన ను రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షత న జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో మాజీమంత్రి నిమ్మల కృష్ణప్ప, మాజీ ఐ ఏ ఎస్ తొగర్ల చిరంజీవులు,తలిదండ్రులు పడవల విశ్వప్రసాద్,రాజ్యలక్ష్మి ల సమక్షంలో శశి మేఘన కు 11,348 రూపాయల నగదు,ప్రసంసాపత్రం, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోసంఘ కార్యదర్శి మాడిశెట్టి శివశంకరయ్య, కోశాధికారి కొండపల్లి పరమేశ్వర రావు, నిమ్మల అంబరీష్, చంగల మహేష్, ముప్పన వీర్రాజు,బండ్ల బాబు, బల్ల వెంకటరమణ,పిచ్చిక శ్యామ్, బళ్ల వెంకటేశ్వర రావు, కార్టూనిస్ట్ మాడా రాము, మన్నెం సతీష్, అల్లక తాతారావు, చంగల మహేష్, అల్లాడ సత్యానారాయణ తదితర దేవాంగ ప్రముఖులు పాల్గొని శశి మేఘనను అభినందించారు.



## డిజిటల్లైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి



**అనంతపురం , కలెక్టరేట్ జూన్ 27:** మనం న్యూస్ః బిఎల్ఓ లు బాధ్యతగా తమ పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి... అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనీ, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం అనంతపురము పట్టణంలోని ఆరట్స్ కళాశాలలో అనంతపురము రూరల్, అర్బన్, రాప్తాడు, బీకే సముద్రం తదితర దగ్గరలోని మండలాల బిఎల్ఓ లు తమ పరిధిలోని ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పురోగతి 80 శాతం కన్నా తక్కువ ఉన్న వారికి అవగాహన కల్పించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్ తో కలిసి పరిశీలించారు. వారి పరిధిలోని ఓటర్లకు ఫోన్ చేసి వారు అందుబాటులో లేకపోవడానికి కారణాలు, వారి గృహ సంఖ్య నందు లేకపోవడం తదితర కారణాలు తెలుసుకుని వారికి ఈఎఫ్ ఫారాలు పంపిణీ, వివరాల నమోదు చేసే అంశం సమన్వయం చేసుకుని పురోగతి చూయించాలని ఆదేశించారు. ఈఎఫ్ ఫారాలు పూరింపు, డిజిటలైజేషన్ అంశాలను పరిశీలించి వారిని పలు వివరాలు అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. నేటి మధ్యాహ్నానికి పురోగతి ఉండాలని తెలిపారు. మెప్మా, డిఆర్డిఎ ప్రతినిధులు వారి పరిధిలోని గృహాల సందర్శన చేసి వారికి ఎస్ఐఆర్ పై తెలిపి బి ఎల్ ఓ ఈఎఫ్ ఫారాలు ఇస్తారని వాటిని పూరించడం తెలిపి మళ్ళీ వారికి అప్పగించాలని, బిఎల్ఓ వివరాలు తెలపమని చెప్పామని తద్వారా త్వరితగతిన మరియు పూర్తి అవగాహనతో ఎన్యూమరేషన్ పూర్తికి అవకాశం ఉందని బిఎల్వో లు, బిఎల్ఎ సమన్వయంతో ఉదయం గృహ సందర్శనలు అయ్యాక మధ్యాహ్నం పైన ఒక కామన్ ప్రాంతం పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, ఈఆర్ఓ రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, ఉదయకుమార్, రాజా, ఎలక్షన్ డిటి కనక రాజు, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## పజలను ఇబ్బంది పెడుతున్న విద్యుత్ అధికారులు

**జూపాడుబంగ్లా జూన్ 28 (మనం న్యూస్)** జూపాడు బంగ్లా మండలంలో గత రెండు రోజుల నుంచి వాన లేదు గాలి లేదు అయినా రాత్రివేళలో విద్యుత్ బంధు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో వాన లేకుండా గాలి లేకున్నా రాత్రి వేళలో విద్యుత్ బందు చేయడంతో పసి పిల్లలు, ప్రజలు, దోమల కాటుతో డెంగు మల్లేరియా లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదాలు ఉన్నాయని రాత్రి వేళలో విద్యుత్ లేకుంటే దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అని ఆయన తెలిపారు,విద్యుత్ అధికారులు వీటిని దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రషీద్. పెద్ద శివన్న గోపి స్వామి దాస్. ఖాదర్ బాషా. గొల్ల రోశన్న తదితరులు పాల్గొన్నారు



## సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి




- **డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**కౌతాళం జూన్ 28 మనం న్యూస్:** జనసేన పార్టీ కార్యచరణ సమావేశంలో కర్నూలు పార్లమెంట్ ప్రతినిధులు సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఘనంగా జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశంలో హాజరైన మంత్రాలయం నియోజకవర్గం నుంచి హాజరైన జనసేన సారథులు మంగళగిరిలోనే సికె కన్వెన్షన్ హాల్లోనే జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన జనసేన నిర్మాణ సారతల సమాచార సేకరణ కమిటీ కార్యచరణ సమావేశం శనివారం అత్యంత ఘనంగా జరిగింది.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో కర్నూల్ పార్లమెంట్ కమిటీ తరపున మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు ఎస్. రామాంజనేయులు కే. అబ్దుల్ ఖాదర్ జిలకర గణేష్ ప్రతినిధులుగా హాజరయ్యారు 12 సంవత్సరాల క్రితం ఎటు చూసినా ఒంటరి ప్రయాణం చేతిలో దీపం లేకపోయినా గుండె నిండా ధైర్యంతో జనసేన ప్రాణం మొదలైంది ఆరోజు ఆ ప్రయాణానికి తోడుగా లక్షలాదిమంది జనసైనికులు విశ్వాసం అంకితభావం జత కలిసి నేడు ఆశయాల అఖండ జ్యోతిగా నిలిచాయి ఆ వెలుగు భావితరాలకు దారి చూపే ధ్రువతారగా నిలపడడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు, కర్నూల్ పార్లమెంట్ సారధులకు ఆత్మీయ భేటీ సమావేశంలో అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాకు చెందిన సారధులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు .
ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలపేతం సంస్థగత నిర్మాణం పై పలు కీలక సూచనలు చేశారు బలమైన సంస్థ గత నిర్మాణమే జనసేన విజయానికి అసలైన పునాది అని తెలిపారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఖాసింవలి



**నందవరం, జూన్ 28 మనం న్యూస్ః** నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం జూన్ 28న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల టిడిపి కన్వీనర్ కాసింవాలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఒకవేళ ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కలు మరిచిపోతే వైద్య సిబ్బంది జూన్ 29 మరియు 30 తేదీల్లో ఇంటింటికీ వచ్చి చుక్కల మందు వేస్తారు.పల్స్ పోలియో ఐదేళ్ల లోపు వయసు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి పల్స్ పోలియో చుక్కలు వేయని పిల్లల కోసం, జూన్ 29, 30 తేదీల్లో ఆశా వర్కర్ల మరియు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపడతారు.రెగ్యులర్ టీకాలు తీసుకున్నప్పటికీ, పల్స్ పోలియో చుక్కలు అదనపు రక్షణను అందిస్తాయి తెలియజేశారు. వైద్య సిబ్బంది పర్యటన లేదా ఇతర సందేహాల కోసం మీ స్థానిక అంగన్వాడీ కేంద్రం లేదా ఆశా వర్కర్లను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడేసబ్ మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత తరాన్ని నిర్మిద్దాం


- **తెలుగుదేశం పార్టీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున**



**దేవనకొండ, జూన్ 28,( మనం న్యూస్)ః** మండలం పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామ సచివాలయం నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని, ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన బాలలే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సందు పాలెం లాలప్ప, పెద్ద కౌలుట్లయ్య, కౌలుట్ల,సుంకన్న, రవికుమార్, రాముడు, గిడ్డయ్య, వైద్య సిబ్బంది, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సరస్వతి,ఆశా కార్యకర్త తిమ్మక్క, అంగన్వాడీ సిబ్బంది లక్ష్మీదేవి, వేరేశమ్మ గ్రామ సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించేనా? పంటలు పండేనా!..

- **ఈసంత్సరం వరిపంటకు గడ్డుకాలమేనా?..**
- **అన్నదాతలకు శాపంగామారిన ప్రతికూల వాతావరణం!..**



**కౌతాళం, జూన్ 28, మనం న్యూస్** భూమిని నమ్ముకొని చెమటను చిందించి,అన్నంపెట్టే అన్నదాత గుండెల్లో మళ్ళీ భయం గుబులు మొదలైంది.ప్రతీ ఏటా ఈపాటికి ఏజెన్సీ ప్రాంతంలోని వరినారుమళ్లు,పొలాలు,పచ్చని పైర్లతో కలకలాడాల్సిన పొలాలు,చెరువుల నిండి జలకలతో నిండుగా ఉండాల్సిన చెరువులు,ప్రస్తుత వాతావరణ మార్పులతో వెలవెల పోతున్నాయి.అన్నదాతలు ఆకాశంవైపు కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.ఈ ఏడాది చూడబోతే,వరిపంటలకు గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది.ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే వరిపంటలకు గడ్డుకాలమేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నైరుతి రుతుపవనాలు సకాలంలో ప్రవేశించినా ఆశించినస్థాయిలో వర్షాలుకురవకపోవడంతో వరిసాగుపై తీవ్రప్రభావం చూపుతుంది.అప్పుడప్పుడు పడుతున్న చినుకులు భూమి తడవడానికే తప్ప సాగుకి పునాది వేసే పరిస్థితి లేదు.ధీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అన్నదాతలు జూన్ నెలలో అడపాదడపా పడిన కొద్దిపాటి జల్లులకు కనీసం త్రాగేందుకు పశువులకు చెరువుల్లో నీరులేని పరిస్థితి ఏర్పడింది.భూమిలో సరైన తేమ లేనందున కొన్నిచోట్ల వరినారుమళ్లను కూడా సిద్ధం చేసే పరిస్థితిలేదు.ఇప్పటి వరకు కనీసం సగటువర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో అన్నదాతలకు తీవ్రమైన వత్తిడిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.భూగర్భ జల మట్టాలు పడిపోయి అన్నదాతలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సరైన వర్షాలు లేకపోవడంతో రైతన్నలు నిరాశ చెందుతున్నారు.ఏది ఏమైనా పంటలు పండాలంటే పుష్కలంగా వర్షాలు కురావాల్సిందే,చుట్టూ జీవనధులు ఉన్నా ఇబ్బందులు తప్పడంలేదు.పోలవరం ప్రాజెక్టుతో బలమైన భూములు ముంపునకు గురికావడంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు

## సిఎంను విమర్శించే స్థాయి మీదికాదు

- **ఎం ఎల్ ఏ మాటల్లో దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది**
- **బిసి ల్లో నాయకులను తయారు చేశారా**
- **మంత్రాలయం నియోజకవర్గం 438కోట్లు మంజూరు...**



**మంత్రాలయం జూన్ ,28,మనం న్యూస్** .మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి రూ.438 కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు కే దక్కిందని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు . ఆదివారం మండలం మాధవరం గ్రామం ఆఫీస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, టిడిపి హయాం లో బిసి లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చామన్నారు. నీ వెంట ఉన్న బీసీకు ను నామమాత్రంగానే అధికారం ఇచ్చావు. అధికారమంతా మీ కుటుంబ సభ్యులనే నాయకులుగా పెట్టారు.మిమ్మును ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు నాలుగు సార్లు ఎం ఎల్ గా ఉన్న మీరు గుర్తు ఉండిపోయే పని ఏదైనాచేశారా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హాయంలో జాబ్ కాలండర్ అంటూ ఎన్నికల హామీల్లో చెప్పారు. సంవత్సరాా జాబ్ క్యాలెండర్ లేదు. ఎమ్మెల్యే మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందన్నారు. -ప్రస్తుత ప్రభుత్వం లో డి ఎస్ సి, పోలీస్ ఉద్యోగాలు ఇచ్చాము. మంత్రాలయం లో శాదిఖానా, ఇండోర్ స్టేడియం, గురుకుల పాఠశాల మంజూరు చేశాము :-రూ. 438 కోట్లు అభివృద్ధికి మంజూరు చేశారు. మీ ప్రభుత్వ హాయంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు.ప్రస్తుతం రాజధాని అమరావతి ని అభివృద్ధి చేస్తున్నాము -బిసి బిడ్డగా ఎం ఎల్ ఏ సీట్ ఇస్తే ఓర్చుకోలేక పోతున్నారు. మీ ఏడు గ్రామాల ప్రజలకు త్వరలోనే స్వాతంత్రా కల్పిస్తామని తెలిపారు. :సిఎం ను విమర్శించే సమయం లో ఆలోచించి మాట్లాడలన్నారు.ఆర్ డి ఎస్, సాగు, తాగునీరుకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి చావిడి వెంకటేష్ లక్ష్మయ్య మల్లయ్య చాపల నాగేష్ , తదితరులు ఉన్నారు.

## పోలియోకు శాశ్వత అడ్డుకట్ట



**నందికొట్కూర్ (మనం న్యూస్)** రెండు చుక్కల మందు పోలియోకు శాశ్వతంగా చికిత్స అవుతుందని నందికొట్కూరు పట్టణంలోని సంత గేటు స్కూల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ముస్లిం మైనార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాదీ చాంద్ సందర్భముగా వివరించారు. ఆదివారం నాడునందికొట్కూరు పట్టణంలో పగిడ్యాల రోడ్డు మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (సంత గేట్) పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ, ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో' కార్యక్రమం లో పాల్గొని 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసిన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య. సాదీ చాంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ: జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో-2026 కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ అధికారులు వైద్య అధికారులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాలకు అండగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి


**పుట్టపర్తి, జూన్ 28 మనం న్యూస్ః** మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఇటీవల వరుసగా జరిగిన విషాద ఘటనలతో బాధలో ఉన్న కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదివారం పరామర్శించారు. క్యాన్సర్ వ్యాధితో వారం క్రితం మృతి చెందిన బోలె బయన్న కుటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నీరు చిన్నికృష్ణ కుమార్తె ప్రియదర్శిని (14) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తదుపరి పుట్టపర్తి అర్బన్ టీవీ9 రిపోర్టర్ కేశవ తండ్రి చిన్న నరసింహులు అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## లేపాక్షి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా బి. రాజు నియామకం



**లేపాక్షి, జూన్ 28, మనం న్యూస్:** లేపాక్షి మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన మండల కార్యదర్శిగా బి. రాజును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి వివిధ బాధ్యతల్లో పనిచేస్తూ సేవలందించానని, తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ స్వామి, మండల అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి తనకు ఈ బాధ్యత అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. ఇంతకుముందు కంటే మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.
తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి, సహకరించిన మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భాస్కరాపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**జూపాడుబంగ్లా జూన్ 28 (మనం న్యూస్)** నంద్యాల జిల్లాను మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూరు డి ఎస్పి రామాంజి నాయక్,వారి పర్యవేక్షణలో నందికొట్కూర్ రూరల్ ఇన్స్పెక్టర్ టి. సుబ్రమణ్యం, సూచనల మేరకు మాదక ద్రవ్యాల బెడదను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. జూపాడుబంగ్లా మండలంలోని, భాస్కరపురం గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ కె.మల్లికార్జున, తమ పోలీసు సిబ్బందితో కలిసి విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న ఈడిగా నాగేషులు, కుమారుడు, ఈడిగ సోమశేఖర్ గౌడ్, వయసు 46 సం, అను వ్యక్తి, అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని తెలుసుకొని అతడిని అరెస్ట్ చేసి, సదరు వ్యక్తి దగ్గర నుండి 20- విస్కీ బాటిల్లు 180 ఝుజూ క్వార్టర్ బాటిళ్ళ ను స్వాధీనపరుచుకొని, కేసు నమోదు చేసి, అలాగే పత్రాలు సరిగా లేని 15 వాహనాల పై ఫైన్ వేయడం జరిగినది, అదేవిధంగా గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడే లేదా ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్,** పట్టణంలోని స్వకుల శాలి సమాజ సత్రంలో ఆదివారం సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో సమాజ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యా వర్ధక సంఘం అధ్యక్షులు ఆనందరావు అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు గుడేకోట శివకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 62 సంవత్సరాలుగా విద్యా వర్ధక సంఘం చేస్తున్న విద్యాదానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్వకుల సాలి సమాజ అధ్యక్షులు వెంకటేశులు ఉపాధ్యక్షులు సాయిప్రసాద్ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు 135 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి మహిళా మండలి అధ్యక్షులు విమల పూర్వ అధ్యక్షులు శశికళ ఉపాధ్యక్షులు చంద్రకళ సమాజ ప్రతినిధులు ఈరన్న, ఆంజనేయులు, కృష్ణమూర్తి, నాగరాజు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పోలియో రెండు చుక్కలు చిన్నారుల పాలిట శ్రీరామ రక్ష



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్ః** పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం మనమందరం ప్రతి ఒక్కరు పాటుపడుదామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు.మడకశిర పట్టణంలో ఆదివారం పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.వారితో పాటు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,శ్రీ సత్యసాయి జిల్లా డెప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ పి ఎస్ మంజువాణి తదితరులు కలసి వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటు పడాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.

## పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి




- **రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**అనంతపురం జూన్ 28 మనం న్యూస్ :** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులను ఆప్యాయంగా పలుకరించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఉదయాన్నే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన వారందర్నీ అభినందించారు. అనంతరం ఆమె స్వయంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. అక్కడక్కడ కొందరు దీని పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ఇంకా 100శాతం పోలియో నిర్మూలన సాధ్యం కాలేదన్నారు. అయితే ఆ లక్ష్యానికి దగ్గరగా ఉన్నామని.. నిండైన జీవితానికి రెండు చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమ, మంగళ వారాల్లో కూడా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయన్నారు.
ఎవరూ ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# కనిపించని పెనుసవాలు



ప్రభుత్వ బయోఫ్యూయల్ (జీవ ఇంధనం) కార్యక్రమంలో ధాన్య ఆధారిత ఇథనాల్‌దే పైచేయిగా మారుతున్న తరుణంలో నీటి వినియోగం, ఆహార ధాన్యాల మళ్లింపు, సబ్సిడీలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంతకాలం పూర్తిగా చెరుకుపైనే ఆధారపడ్డ భారత్ ఇథనాల్ బ్లెండింగ్ (మిశ్రమం) కార్యక్రమం, ఇప్పుడు క్రమంగా మొక్కజొన్న, వరి వంటి ధాన్య ఆధారిత ముడిసరుకుల వైపు మళ్లుతోంది. ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి, సరఫరా వనరులను విస్తరించడానికి, రైతన్నలకు కొత్త ఆదాయ మార్గాలను సృష్టించడానికి ఈ మార్పు దోహదపడుతుందని పరిశ్రమ ప్రతినిధులు పేర్కొంటున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో ఈ కార్యక్రమం శరవేగంగా విస్తరించింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు సేకరించిన ఇథనాల్ పరిమాణం 2013-14లో 38 కోట్ల లీటర్లుండగా, 2024-25 నాటికి అది 904 కోట్ల లీటర్లకు చేరింది. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే శాతం కూడా 2014-15 నాటి 1.14 శాతం నుంచి, ప్రస్తుతం నడుస్తున్న ఇథనాల్ సరఫరా సంవత్సరం 2025-26 (నవంబర్ 2025 నుండి అక్టోబర్ 2026) లో 20 శాతానికి పెరిగింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ కార్యక్రమం ద్వారా చక్కెర మిల్లులకు రూ.1.29 లక్షల కోట్లకు పైగా రాబడి లభించగా, రూ.42,000 కోట్లను మించిన పెట్టుబడులు వచ్చాయి. భారత్ ఇప్పుడు ఈ-20 (20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్) పరిమితిని దాటి, ఈ-85, ఈ-100 వంటి అధిక శాతాల మిశ్రమాల వైపు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో దేశ జీవ ఇంధన ఆశయాలకు ఏ పంటల్ని ఇంధనంగా మార్చాలనే చర్చ ఊపందుకుంది.





వీక్షణం

## భారత ఇథనాల్ విధానాల ఫలితం నీటిసమస్యేనా?!

ఇథనాల్ ఉత్పత్తి కోసం ఆహార ధాన్యాలను మళ్లించడంపై అంతర్జాతీయంగా కూడా చర్చ జరుగుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల వల్ల పప్పుధాన్యాలు, నూనెగింజల దిగుబడి హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఇటువంటి తరుణంలో భారత్ తన మిగులు వరి, మొక్కజొన్న నిల్వలను ఇంధన తయారీకి వాడటం తాత్కాలికంగా మేలు చేసినప్పటికీ, దీర్ఘకాలంలో పౌష్టికాహార లభ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పేదరిక నిర్మూలన పథకాలకు అందించే రేషన్ బియ్యం పరిమాణం తగ్గకుండా చూసుకోవడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, పెట్రోల్లో ఇథనాల్ కలపడం ద్వారా వాహనాల నుండి వెలువడే కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ-20 ఇంధన వినియోగం వల్ల పాత వాహనాలతో పోలిస్తే కర్బన ఉద్గారాలు దాదాపు 30 నుండి 50 శాతం వరకు తగ్గుతున్నట్లు పరిశోధనల్లో తేలింది. ఇది నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడుతుంది.

భారతదేశపు ఇథనాల్ ప్రయత్నానికి ఒక నిగూఢమైన సవాలు ఎదురవుతోంది, అదే పెరుగుతున్న నీటి భారం. మొదటి తరం (1ఎ) ఇథనాల్ ఉత్పత్తిలో అధిక వృద్ధి మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో జరిగింది, ఇక్కడ భూగర్భ జలాల కొరత ఇప్పటికే ఒక తీవ్రమైన ఆందోళనగా ఉంది. సంప్రదాయ రవాణా ఇంధనాలకు స్వచ్ఛమైన ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించడం, దిగుమతి చేసుకున్న ముడి చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడం, ముఖ్యంగా చక్కెర పరిశ్రమ కోసం ఇథనాల్‌కు స్థిరమైన దేశీయ మార్కెట్‌ను సృష్టించడం వంటి లక్ష్యాలతో భారతదేశం 2003 జనవరిలో తన ఇథనాల్ మిశ్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎంపిక చేసిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 5 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను తప్పనిసరి చేయాలనే ఆదేశంతో ఈ కార్యక్రమం మొదలైంది. రెండు దశాబ్దాలకు పైగా గడిచిన తర్వాత, ఈ కార్యక్రమం గణనీయంగా పురోగమించింది. 2026 నాటికి, భారతదేశం తన ఈ-20 బ్లెండింగ్ లక్ష్యాన్ని అధిగమించింది, ఈ-85, ఈ-100 వంటి అధిక ఇథనాల్ బ్లెండ్లకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం మోటారు వాహన నిబంధనలకు సవరణలను ప్రతిపాదించింది. దీని వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, కేంద్రం ఇటీవల 22 శాతం, 25 శాతం, 27 శాతం, 30 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకం నుండి మినహాయింపు ఇచ్చింది. అయితే, దేశం ఈ-20కి అతీతమైన మార్గాన్ని అన్వేషిస్తున్న కొద్దీ, ఇంధన భద్రత, వాహన అనుకూలత, చమురు దిగుమతులను తగ్గించడం వంటి అంశాలకు మించి చర్చ విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో అంతకంతకూ ప్రాముఖ్యత సంతరించుకుంటున్న మరో అంశం వెలుగులోకి వస్తోంది: అదే నీటి వినియోగం.

ఇథనాల్ ఉత్పత్తి డిస్టిలరీలో ప్రారంభం కాదనే వాస్తవం నుండే ఈ ఆందోళన పుడుతుంది. ఇది వ్యవసాయ భూమిలో మొదలవుతుంది, అక్కడ వివిధ రకాల ముడి పదార్థాలకు విపరీతంగా భిన్నమైన పరిమాణంలో నీరు అవసరమవుతుంది. ఫ్యూయల్ స్టేషన్‌లో ఒక లీటరు ఇథనాల్ ఒకేలా కనిపించినప్పటికీ, దానిని ఉత్పత్తి చేయడానికి వినియోగించే నీటి పరిమాణం పంట, భౌగోళిక ప్రదేశం, నీటిపారుదల పద్ధతిని బట్టి గణనీయంగా మారవచ్చు. పంట వర్షం, కాలువ వ్యవస్థలు లేదా భూగర్భ జలాల వెలికితీతపై ఆధారపడి ఉందా, లేదా అనే విషయం దాని మొత్తం నీటి వినియోగంపై ప్రధాన ప్రభావాన్ని చూపుతుంది. భారతదేశపు ఇథనాల్ విస్తరణ వ్యూహం ఈ సవాలును పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదని పరిశ్రమకు చెందిన కొందరు నిపుణులు వాదిస్తున్నారు. మొదటి తరం (1ఎ) ఇథనాల్ ఉత్పత్తిలో అధిక వృద్ధి మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో జరిగింది, ఇక్కడ భూగర్భ జలాల ఒత్తిడి ఇప్పటికే ఒక తీవ్రమైన ఆందోళనగా ఉంది. వారి ప్రకారం, ప్రస్తుత విధానాలు ప్రణాళిక నిర్ణయాలలో ప్రాంతీయ నీటి లభ్యతను తగినంతగా చేర్చకుండా, ప్రధానంగా ఉత్పత్తిని పెంచడంపైనే దృష్టి సారించాయి. ఫీడ్‌స్టాక్ కేటాయింపు, ఇథనాల్ ఉత్పత్తి లక్ష్యాలను నీటి ఒత్తిడి అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితులు లేదా జీవితకాల నీటి వినియోగ గణనలతో క్రమపద్ధతిలో అనుసంధానించలేదన్న విమర్శలు ఉన్నాయి. ఫలితంగా, ఇథనాల్ డిమాండ్ పెరిగేకొద్దీ, ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రాంతాలు అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సమర్పించిన 2025 నాటి అంచనా నుండి వచ్చిన డేటా ఈ ఆందోళనను మరింత బలపరుస్తోంది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ వార్షిక భూగర్భ జలాల పునర్భరణ 448.52 బిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా, వార్షికంగా వెలికితీయగల భూగర్భ జల వనరులు 407.75 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా ఉన్నాయి. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న అనేక అంచనా యూనిట్లను అధికంగా వినియోగించబడినవిగా, క్లిష్టమైనవిగా లేదా పాక్షిక-క్లిష్టమైనవిగా వర్గీకరించింది. ఇది భూగర్భ జల నిల్వలపై పెరుగుతున్న ఒత్తిడిని స్పష్టం చేస్తోంది. పరిమిత నీటి లభ్యత ఉన్నప్పటికీ, విధానపరమైన ప్రోత్సాహకాలు, రాయితీతో కూడిన విద్యుత్ సేకరణ వ్యవస్థలు అధిక నీటి వినియోగం గల పంటల సాగును ప్రోత్సహించే ప్రాంతాలలో ఈ ప్రమాదాలు మరింత తీవ్రమవుతాయి. ఇటువంటి పరిస్థితులలో, పెరుగుతున్న ఇథనాల్ డిమాండ్, ఇప్పటికే స్థానిక నీటి వనరులపై ఒత్తిడిని కలిగిస్తున్న ప్రస్తుత పంటల సరళిని మరింత క్లిష్టతరం చేయగలదు.

### ఇథనాల్ ఉత్పత్తి - నీటి పాదముద్ర

ఉపయోగించే ముడి పదార్థాన్ని బట్టి ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన నీటి పరిమాణం గణనీయంగా మారుతుంది. నీతి ఆయోగ్, పెట్రోలియం - సహజ వాయువుల మంత్రిత్వ శాఖ రూపొందించిన 'భారతదేశంలో ఇథనాల్ బ్లెండింగ్ రోడ్మ్యాప్' ప్రకారం, చెరకు నుండి ఒక కిలోగ్రాము చక్కెరను ఉత్పత్తి చేయడానికి 1,600 నుండి 2,100 లీటర్ల నీరు అవసరం. ఈ అంచనాల ఆధారంగా, చక్కెర నుండి ఒక లీటరు ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారుగా 3,000 లీటర్ల నీరు వినియోగిస్తారు. బియ్యం ఆధారిత ఇథనాల్ ఉత్పత్తికి మరింత ఎక్కువ నీటి అవసరం ఉంటుంది. ఒక కిలోగ్రాము బియ్యం ఉత్పత్తి చేయడానికి సాధారణంగా సుమారు 4,000 లీటర్ల నీరు అవసరం. ఒక లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 2.5 నుండి 3 కిలోగ్రాముల బియ్యం అవసరం కాబట్టి, ఉత్పత్తి అయ్యే ప్రతి లీటరు ఇంధనానికి మొత్తం నీటి వినియోగం 10,000 లీటర్లకు పైగా ఉండవచ్చు. ధాన్య ఆధారిత ముడి పదార్థాలలో, ఇథనాల్ ఉత్పత్తికి మొక్కజొన్నను అతి తక్కువ నీటి వినియోగం గల ఎంపికగా పరిగణిస్తారు. వరి, నూకలతో పోలిస్తే ఎకరానికి ఇథనాల్ ఉత్పత్తి సాధారణంగా తక్కువగా ఉన్నప్పటికీ, మొక్కజొన్నకు గణనీయంగా తక్కువ నీరు అవసరం అవుతుంది, అందువల్ల నీటి నిర్వహణ దృక్కోణం నుండి ఇది తులనాత్మకంగా మరింత సుస్థిరమైన ఎంపికగా నిలుస్తుంది. ఈ గణాంకాలు ప్రధానంగా వ్యవసాయ నీటి వినియోగాన్ని ప్రతిబింబిస్తాయి. పారిశ్రామిక ప్రాసెసింగ్, శుద్ధి ప్రక్రియలలో కూడా అదనపు నీరు వినియోగం ఉంటుంది. అయితే, పంట సాగు సమయంలో వినియోగించే నీటి పరిమాణంతో పోలిస్తే డిస్టిలరీలలో ఉపయోగించే నీరు చాలా తక్కువగా ఉంటుందని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. అందువల్ల, ఇథనాల్ తాలూకు మొత్తం నీటి వినియోగంలో వ్యవసాయ పద్ధతులే ప్రధాన కారకంగా నిలుస్తున్నాయి.

### చెరకు-నీటి సవాలు

భారతదేశపు ఇథనాల్ విస్తరణలో చెరకు కీలక పాత్ర పోషించింది, ఇప్పటికే ఉన్న మిల్లులు, డిస్టిలరీలు, విస్తృతమైన కొత్త పెట్టుబడుల అవసరం లేకుండా ఉత్పత్తిని వేగంగా పెంచడానికి వీలు కల్పించాయి. అదే సమయంలో, నీటి వినియోగానికి సంబంధించిన చర్చలలో చెరకు అత్యంత వివాదాస్పదమైన పంటలలో ఒకటిగా మిగిలిపోయింది. చెరకు ఆధారిత ఇథనాల్‌ను కేవలం ఇంధన ఉత్పత్తి కోణంలో మాత్రమే అంచనా వేయడం సరిపోదని నిపుణులు నొక్కి చెబుతున్నారు. ఇప్పటికే భూగర్భ జలాల క్షీణత, పునరావృతమయ్యే నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రాంతాలలో, పెరుగుతున్న ఇథనాల్ డిమాండ్‌ను తీర్చడానికి చెరకు సాగును విస్తరించడం వల్ల కొరతగా ఉన్న నీటి వనరులపై ఒత్తిడి తీవ్రతరం కావచ్చు.

### మొక్కజొన్న చుట్టూ వైరుధ్యాలు


ప్రపంచంలోనే అతిపెద్ద మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ కార్యక్రమాన్ని నడుపుతున్న అమెరికా, హెక్టారుకు దాదాపు 11 టన్నుల మొక్కజొన్నను పండిస్తుండగా, భారత్‌లో ఈ దిగుబడి కేవలం 3.5 టన్నులుగానే ఉంది. 'జన్యుమార్పిడి పంటలతో సహా మెరుగైన సాంకేతికతను ఉపయోగించి, ఉత్పాదకతను హెక్టారుకు కనీసం 6, 7 లేదా 8 టన్నులకు పెంచకపోతే, ఇథనాల్ తయారీలో మొక్కజొన్న ఎప్పటికీ పూర్తి పోటీతత్వాన్ని సాధించలేదు' అని నిపుణులు తెలిపారు. ఇథనాల్ ఉత్పత్తిని విపరీతంగా పెంచడం కాలక్రమేణా పంటల సాగు విధానాన్ని ప్రభావితం చేయవచ్చని ORF పరిశోధకురాలు జైన్ హెచ్చరించారు. ఇథనాల్ ముడిసరుకుల ద్వారా వచ్చే అధిక రాబడి, పప్పుధాన్యాలు, నూనెగింజల కంటే రైతులను మొక్కజొన్న, చెరుకు, వరి సాగు వైపు ఎక్కువ మొగ్గు చూపేలా ప్రేరేపించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.




- పసుపులేటి గీత
(అసిస్టెంట్ ఎడిటర్)

## 'ఆల్కహాల్' వాహనాల హవా?!

కిటికీ



భారత్‌లో కొత్త విప్లవం రాబోతోంది. గల్ఫ్‌తో సహా ఇతర దేశాల నుంచి పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, ఇకపై భారత్‌లో వాహనాలు త్వరలోనే ప్రధానంగా ఆల్కహాల్‌తో కూడిన ఇంధనంతో నడవవచ్చు. ఆల్కహాల్‌తో కూడిన ఇంధనం అంటే ఏమిటి అనే సందేహం వచ్చిందా? ఇంధనంలో 85 శాతం వరకు ఇథనాల్, 15 శాతం పెట్రోల్ మిశ్రమంతో కూడిన ఈ-85 ఇంధనమన్నమాట! పెట్రోల్‌లో 20% ఇథనాల్‌ను కలిపే 'ఈ-20' ఇంధనం ఇప్పటికే అందుబాటులోకి రాగా, ఇప్పుడు ఏకంగా 85% ఇథనాల్‌తో నడిచే 'ఈ-85' (ఫ్లెక్స్ ఫ్యూయెల్) దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం, చమురు సంక్షోభం నేపథ్యంలో ముడిచమురు దిగుమతులను తగ్గించుకోవడమే లక్ష్యంగా భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. లభిస్తున్న సమాచారం ప్రకారం ఈ-85 అమలుపై ఇప్పటికే మార్కెట్ వర్గాలతో ఏకాభిప్రాయం కుదిరింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ-20 పెట్రోల్‌కు ఇది అదనంగా ఒక ప్రత్యేక గ్రేడ్ ఇంధనంగా లభిస్తుంది. అయితే ఈ ఇంధనాన్ని వాహనాల్లో వాడాలంటే, సాధారణ ఇంజన్లు సరిపోవు. 'ఫ్లెక్స్ ఫ్యూయెల్ వెహికల్స్' (ఎఫ్ఎఫ్‌వివిఎస్)గా పిలిచే ప్రత్యేక ఇంజన్లను వాహన తయారీదారులు రూపొందించాల్సి ఉంటుంది. సాధారణ ఇంజన్లలో ఈ-85 ఇంధనాన్ని వాడితే, సీల్స్, హోస్‌పైపులు దెబ్బతినడమే కాకుండా, ఇంజన్ పనితీరు మందగించడం, తుప్పు పట్టడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే ప్రత్యేకంగా రూపొందించిన ఇంజన్లు మాత్రమే ఈ అధిక ఇథనాల్ మిశ్రమాన్ని తట్టుకోగలవు.

ఇథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న వంటి సహజ పంటల నుంచి ఉత్పత్తి చేసే జీవ ఇంధనం. ముడిచమురు దిగుమతుల్ని తగ్గించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో దీనిని అధికశాతంలో కలుపుతోంది. ప్రస్తుతం దేశంలో ఈ-20 (20%ఇథనాల్+80%పెట్రోల్) ఇంధనం అందుబాటులో ఉండగా, ప్రభుత్వం ఈ-30, ఈ-85 (ఫ్లెక్స్ ఫ్యూయెల్) వంటి అధిక ఇథనాల్ మిశ్రమాల దిశగా అడుగులు వేస్తోంది.



ఇథనాల్ బ్లెండింగ్ అనేది చెరకు, మొక్కజొన్న, ఇతర మానవ వ్యవసాయ ఉత్పత్తుల నుంచి తీసిన పునరుత్పాదక ఇంధనమైన ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపడంగా భావించవచ్చు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ-10 పెట్రోల్ వాడకంలో ఉండగా, దాన్ని దశల వారీగా ఈ-20 స్థాయికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీని వాడకం వల్ల పర్యావరణానికి, రైతులకు మేలు జరుగుతుంది. పెట్రోల్‌తో పోల్చితే ఇథనాల్ ఎక్కువగా మండుతుంది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికర వాయువుల ఉద్గారం తగ్గుతుంది. పంటల మాదిరిగా ఉత్పత్తి అయ్యే ఇథనాల్ కోసం చెరకు, మొక్కజొన్నలకు డిమాండ్ పెరుగుతుంది. తద్వారా రైతులకు ఆదాయం లభిస్తుంది.

- కల్కి

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151,
And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.